



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

# కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 29 జూన్ 2025 | 16 పేజీలు


### మంథని సమగ్రాభివృద్ధికి

# ప్రణాళికాబద్ధంగా పనిచేయాలి

- ఎరువులు, విత్తనాల సరఫరా పట్ల రైతులు ఆందోళన చెందవద్దు
- భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యుత్ శాఖ ఇన్ ఫ్రా ఏర్పాటు
- మంథని ఆసుపత్రిలో రోగులను ఇతర ఆసుపత్రికి రిఫర్ చేయడం మానివేయాలి
- అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన మంత్రి శ్రీధర్ బాబు

**సూర్య మంథని**

మంథని సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని రాష్ట్ర ఐ.టి, పరిశ్ర మలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. శని వారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి శివ కిరణ్‌గార్డెన్స్‌లో 4 మండలాల అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష (మిగతా 2లో)





### సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో

# ఏసీబీ దాడులు

- 5 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఇద్దరు ఉద్యోగులు

**సూర్య- సుల్తానాబాద్**



సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఏసీబీ దాడులు కలకలం సృష్టించాయి. మున్సిపల్ కార్యాలయంలో ఆర్ఐ వినోద్, బిల్ కలెక్టర్ విజయ్ కుమార్‌లు 5 వేలు రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ఆర్నకొండ ప్రసాద్ ఇంటి నంబర్ కోసం గత సంవత్సర కాలం నుండి మున్సిపల్ ఆఫీస్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోగా, గత 15 రోజుల నుండి మున్సిపల్ ఉద్యోగులైన వినోద్, విజయ్‌లను కలవగా పదివేల రూపాయలు లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ప్రసాద్ అవినీతి నిరోధకశాఖ అధికారులకు ఫిర్యాదు చేసాడు. ముందస్తు ఒప్పందం ప్రకారం 5 వేల రూపాయలు లంచం ఇస్తుండగా ఏసీబీ డిఎస్పీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు వలపన్ని ఇద్దరు ఉద్యోగులను పట్టుకున్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు తెలుస్తోంది.



### ప్రభుత్వ భూములను ఆక్రమించేవారిపై,

# అక్రమ రిజిస్ట్రేషన్లపై ఉక్కుపాదం

- కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్
- నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించిన సిపి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ భూములను ఆక్రమించేవారిపై, అక్రమ రిజిస్ట్రేషన్లపై ఉక్కుపాదం మోపాలన్నారు. సంబంధిత చట్టాలకనుగుంగా నిందితులపై కేసులు నమోదు చేయాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ అన్నారు. కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో శనివారం కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్, పోలీసు అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. చిట్ ఫండ్ మోసాలు కూడా



ఎక్కువగా నమోదు అవుతున్నందున వాటి పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి బాధితులకు న్యాయం చేసేందుకు కృషి (మిగతా 2లో)




### ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు

# ఉచితంగా ఇసుక అందిస్తాం

- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అందిస్తాం అని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లాలోని బుగ్గారం మండల కేంద్రంలో శనివారం ఇందిరమ్మ ఇండ్లు మంజూరి పత్రాలను, కళ్యాణ లక్ష్మి , షాది ముబారక్ చెక్కుల అర్హులైన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు సత్వరమే నిర్మాణాలు పూర్తి చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. విడతల వారీగా ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి



రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఉచిత ంగా ఇస్తుందని తెలిపారు. సిమెంట్, స్టీల్ ధరలు తగ్గిం చేలా ప్రయత్నాలు చేస్తున్నదని వివరించారు. జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ ఇండ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం మొదలు పెట్టాలని సూచించారు. బేస్మెంట్, ఇతర దశలు పూర్తి కాగానే గ్రామాల్లో (మిగతా 2లో)

### మంత్రి అడ్లూరికి

# తప్పిన పెను ప్రమాదం..

- మంత్రి కారును ఢీకొన్న మరో కారు
- మంత్రి కారు టైర్లు ఊడిపోవడంతో ప్రమాదం
- స్వల్ప గాయాలతో బయట పడ్డ మంత్రి

**సూర్య మెట్‌పల్లి:-** 2లో..



# మంథని సమగ్రాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా పని చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**

నిర్వహించారు. విద్యుత్ శాఖ, పౌర సరఫరాల శాఖ, సింగరేణి , జాతీయ రహదారుల భూ సేకరణ, వైద్య శాఖ, మిషన్ భగీరథ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, విద్యా శాఖ, నీటిపారుదల శాఖ పనితీరు సంబంధిత అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మంథని ప్రాంతంలో రైతులకు ఎరువులు విత్తనాలు స్టాక్ కొరత ఉందని దుష్ప్రచారం జరుగుతుందని, మన దగ్గర అవసరానికి మించి స్టాక్ సమృద్ధిగా అందుబాటు లో ఉందని, ఎవరు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. భవిష్యత్తు విద్యుత్ అవసరాలను, పీక్ డిమాండ్ దృష్టిలో ఉంచుకొని మంథని ప్రాంతంలో అవసరమైన సబ్ స్టేషన్, అదనపు విద్యుత్ లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గంగదేవిపల్లి లో సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు వారం రోజులలో శంకుస్థాపన చేయాలని, మచ్చుపేట లో 132 కేవి సబ్ స్టేషన్ ఏర్పాటు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. మంథని పట్టణంలో విద్యుత్ సరఫరా హెచ్చుతగ్గులు (ఫ్లక్చువేషన్) జరుగు తుందని, దీనిని వెంటనే ఎస్ఈ ప్రత్యేకంగా సమీక్షించి పరిష్కరించాలని అన్నారు. ప్రతి సబ్ స్టేషన్ వారిగా గ్రామాల్లో విద్యుత్ సరఫరా సమస్యలు లేకుండా పరిష్కరించాలని, రాబోయే 3 నెలల పాటు విద్యుత్ సరఫరా చాలా కీలకమని, అధికారులు అప్రమత్తం ఉండాలని మంత్రి తెలిపారు.సన్న బియ్యం సరఫరాకు సంబంధించి ప్రజలలో స్పందన తెలుసుకోవాలని అన్నారు. మంథని పరిధిలో నూతనంగా 1417 రేషన్ కార్డులు జారీ చేశామని, 12 వేల 559 సభ్యులకు అదనంగా రేషన్ అందుతుందని అన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి తప్పనిసరిగా పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు రేషన్ కార్డులు జారీ చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంలో ఎక్కడ కోతలకు ఆస్కారం ఉండడానికి వీలు లేదని అన్నారు. మంథని ప్రాంతంలో పైలట్ ప్రాజెక్టు క్రింద రేషన్ షాపు వద్ద చిన్న సూపర్ మార్కెట్ ఏర్పాటు చేసే దిశగా ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. రేషన్ షాపు లకు ప్రత్యేక గుర్తింపు ఉండేలా చూడాలని అన్నారు.

మంథని ఆసుపత్రికి వచ్చే రోగులను అధికంగా గోదావరిఖని, పెద్దపల్లి ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఈ పద్ధతి వెంటనే మార్చుకోవాలని, ఆసుపత్రికి వచ్చే రోగులను తప్పనిసరిగా అడ్మిట్ చేసుకోవాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మంథని ఆసుపత్రిలో బయో మెట్రిక్ విధానం ద్వారా అటెండెన్స్ నమోదు చేయాలని అన్నారు. ఆసుపత్రి పని తీరు పై ప్రత్యేకంగా వచ్చే నెల సమావేశం ఉంటుందని , పని తీరు ఇంప్రూవ్ కావాలని అన్నారు. మంథని ప్రాంతంలో వైద్య శాఖ పరిధిలో సబ్ సెంటర్ల నిర్మాణ పనుల పురోగతి పై సమీక్ష నిర్వహించి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని మంత్రి డి.ఎం.హెచ్.ఓ ను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన అన్ని పరికరాలు, సామాగ్రి అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ కు మంత్రి సూచించారు. మంథని పట్టణ ప్రజలకు త్రాగు నీటి సరఫరా స్థిరికరణ చేసేందుకు మిషన్ భగీరథ తో పాటు పాత వ్యవస్థ పునరుద్దరణకు ప్రతిపాదనలు వారం రోజులలో అందించాలని అన్నారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ పరిధిలో త్రాగునీటి సరఫరా కోసం ఉన్న పాత స్కీం పునరుద్ధరణకు గల అవకాశాలు పరిశీలించాలని అన్నారు. మంథని ప్రాంతంలో ఉన్న ఎస్సారెస్పీ కాల్వలలో సిల్ట్ తొలగింపు చర్యలు తీసుకోవాలని, రాబోయే నెల రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రతి సంవత్సరం రెగ్యులర్ గా ఉపాధి హామీ పనుల క్రింద కాల్వల డీ సిల్టింగ్ జరగాలని అన్నారు. మంథని ప్రాంతంలో పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టుల డిపిఆర్ పూర్తి చేయాలని అన్నారు. అటవీ అనుమతుల మంజూరు ప్రక్రియ, ప్రాజెక్టు డిపిఆర్ రూపకల్పన సమాంతరంగా జరగాలని అన్నారు. పోడు భూముల పట్టాలు ఉన్న రైతులను ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులకు గురి చేయవద్దని, ఎక్కడా కొత్తగా అటవీ నరికివేత జర్గకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో నూతన బస్సు రూటు కనీసం 10 రోజులు నడపాలని అన్నారు. మంథని డిపో బస్టాండ్ ఆధునీకరణ పనులు ప్రారంభించాలని, త్వరలోనే రవాణా శాఖ మంత్రి చే శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో సిమెంట్, స్టీల్, ఇటుక ధరలు పెరగకుండా చూడాలని అన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీల ద్వారా వ్యాపారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరపాలని అన్నారు. మంథని నియోజకవర్గం పరిధిలో ఏ.సి.డి.పి క్రింద పంచాయతీ రాజ్, ఆర్ %డ% బీ క్రింద మంజూరు చేసిన పనుల పురోగతి వివరాలు వారం నాటికి తయారు చేసి అందించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సుందిళ్ళ గ్రామంలో సింగరేణి మైనింగ్ లీజు భూముల పరిహారం అర్హులకు అందించేందుకు ఎంజాయ్ మెంట్ సర్వే చేశామని, గ్రామ సభ నిర్వహించి అర్హులైన వారికి మాత్రమే పరిహారం అందేలా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం గ్రామ సభలో క్లియర్ చేసిన 52 మంది రైతులకు వారం రోజులలో పరిహారం అందిస్తామని అన్నారు. జాతీయ రహదారి సంబంధించి పెండింగ్ భూ సేకరణ 80 శాతం అవార్డు పాస్ చేశామని, వీరికి త్వరలోనే పరిహార చెల్లింపులు పూర్తి చేస్తామని అన్నారు. అంతకుముందు రామగిరి, ముత్తారం, మంథని, మండలాలకు సంబంధించి 4 కోట్ల విలువ గల కళ్యాణ లక్ష్మి, సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ డి.వేణు, మంథని ఆర్.డి.ఓ.సురేష్,సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను ఆక్రమించేవారిపై, అక్రమ రిజిస్ట్రేషన్ల పై ఉక్కుపాదం

**(మొదటి పేజీ తరువాయి)**

చేయాలన్నారు. పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను సరైన పద్ధతిలో అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు తమ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచూ సందర్శిస్తూ సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని సూచించారు. డివిజన్ల వారీగా ఏసీపీ అధికారులు ప్రతి నెలా నేర సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. సీసీసీ ద్వారా వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఆకస్మికంగా తలెత్తే శాంతిభద్రతల సమస్యలను ఎదుర్కొనేందుకు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా వుంటూ బారికేడ్ లు , లాఠీలు, హెల్మెట్‌లు వంటివి సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు.ఎస్ హెచ్ ఓలుగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై, ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులు పోలీస్ స్టేషన్ మేనేజ్‌మెంట్‌ను సక్రమంగా నిర్వహించాలని, పోలీస్ స్టేషన్ మరియు పరిసరాలు పరిశు భ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహణ సరైన పద్ధతిలో ఉండాలని, నమోదైన కేసుల వివరాలు సీసీటీఎన్ఎస్‌లో నమోదు చేయాలని సూచించారు. పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, వాటికి గల కారణాలను తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వాధీనం చేసుకున్న వాహనాలను రికార్డుల్లో నమోదు చేయాలని, వదిలివేయబడిన వాహనాలను వేలం వేసేందుకు పై అధికారులకు తెలియజేయాలని చెప్పారు.రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, పాయింట్ బుక్‌ల ఏర్పాటు, సమన్ల జారీ వంటి విధులను సమర్థవంతంగా నిర్వహించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.డివిజన్‌ను సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కు ఏఎస్సై లేదా హెడ్ కానిస్టేబుల్‌ను ఇంచార్జ్‌గా నియమించాలని, తిరిగి సెక్టార్‌లను రెండు మూడు గ్రామాలతో కలిపి సబ్–సెక్టార్లుగా విభజించి వాటికి పోలీస్ కానిస్టేబుళ్లను కేటాయించాలని ఆదేశించారు. దీని ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకోవడంతోపాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని తెలిపారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెలా వారికి సంబంధించిన కొత్త సమాచారం సేకరించి నమోదు చేసుకోవాలని అన్నారు.గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా, పి.డి.ఎస్. బియ్యం అక్రమ రవాణా, పేకాట స్థావరాలను గుర్తించి వాటిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. గంజాయి నిర్మూలనలో భాగంగా స్థానిక పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.సైబర్ నేరాల సంఖ్య పెరుగుతున్నందున ప్రజల్లో వాటిపై అవగాహన పెంచాలని, పెండింగ్ వారెంట్లను అమలు చేయాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలపై చర్చించి, తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ హెూల్స్‌గా గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వ భూములను ఆక్రమించేవారిపై మరియు అక్రమ రిజిస్ట్రేషన్ల పై ఉక్కుపాదం మోపాలన్నారు. సంబంధిత చట్టాలకనుగుంగా నిందితులపై కేసులు నమోదు చేయాలన్నారు. చిట్ ఫండ్ మోసాలు కూడా ఎక్కువగా నమోదు అవుతున్నందున వాటి పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టి బాధితులకు న్యాయం చేసేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ , ఏసీపీలు వెంకటస్వామి (టౌన్), హుజురాబాద్ ఏసీపీ వి మాధవి , యాదగిరి స్వామి (ట్రాఫిక్), శ్రీనివాస్ (ఎస్బి), వేణుగోపాల్ (సీటీసీ), లతో పాటు కమిషనరేట్‌లోని అన్ని విభాగాల, పోలీస్ స్టేషన్ల, సర్కిల్‌లకు చెందిన ఇన్‌స్పెక్టర్లు, హెడ్ క్వార్టర్స్ లోని అన్ని విభాగాల రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ఎస్ హెచ్ ఓలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఉచితంగా ఇసుక అందిస్తాం

**(మొదటి పేజీ తరువాయి)**

పంచాయతీ కార్యదర్శి, మున్సిపాలిటీల్లో వార్డ్ ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లాలని, వారు ఆన్లైన్లో నిర్మాణ దశను తెలియజేసి ప్రభుత్వం నుండి బిల్లులు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు 191 అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. కల్యాణ లక్ష్మిషాది ముబారక్ 17 చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మంత్రి పర్యటన సందర్బంగా జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ పర్యవేక్షణలో ధర్మపురి, మల్యాల సీఐలు రాం నరసింహ రెడ్డి, నీలం రవి, ఎస్సైలు శ్రీధర్ రెడ్డి, కుమార స్వామి, కిరణ్, కృష్ణసాగర్ రెడ్డి పోలీస్ సిబ్బందితో బందోబస్తూ చేపట్టారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవిన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, తహసీల్దార్ మాజీద్, ఎంపిడిఓ అఫ్జల్ మియా,సంగనబట్ల దినేష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్,నిశాంత్ రెడ్డి, నర్సాగౌడ్, వివేకానంద, కర్ర విక్రమ్ రెడ్డి, ఎన్నం కిషన్ రెడ్డి,గట్టు గంగారామ్, హౌసింగ్ పీడీ ప్రసాద్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆరతికి డాక్టరేట్

**సూర్య, హుజురాబాద్ రూరల్**



కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న బైరి ఆరతి కి ఓయూ ఉస్మానియా యూనివర్సిటి డాక్టరేట్ ప్రధానము చేసింది. " మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ టెక్నిక్‌లను ఉపయోగించి స్మార్ట్ అగ్రికల్చరల్‌లో పత్తి దిగుబడి గుర్తింపు" అనే అంశం పై ఆమె చేసిన పరిశోధనపై ఉస్మానియా యూనివర్సిటి ఆమెకు డాక్టరేట్ పట్టాను ప్రధానం చేసింది. ఆమెకు డాక్టర్ రావడం పట్ల కిట్స్ కళాశాల డైరెక్టర్ మాజీ ఎమ్మెల్యే వి. సతీష్ కుమార్, డాక్టర్, మేజర్ రవీంద్ర బాబు కల్లం, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఈశ్వరయ్య, డైరెక్టర్, డాక్టర్ కె. శంకర్ లు అభినందించారు.



## పగిలిన మిషన్ భగీరథ పైప్ లైన్

**- మరమ్మతులు చేపట్టిన అధికారులు**

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లి గుట్ట శివారులో శుక్రవారం రాత్రి మిషన్ భగీరథ పైప్ లైన్ పగలడంతో ఆ ప్రాంతమంతా జలమయ మయింది. శనివారం ఉదయం మున్సిపల్ అధికారులు, మిషన్ భగీరథ శాఖ అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టారు. శనివారం సాయంత్రం వరకు మరమ్మత్తులు పనులు పూర్తి కావడంతో ఆదివారం నుండి నీటి సరఫరా జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తెలిపారు.

## మంత్రి అడ్లూరికి తప్పిన పెను ప్రమాదం..

**సూర్య మెట్‌పల్లి:-**



మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు తృటిలో రోడ్డు ప్రమాదం తప్పింది. ఆయన వెళ్తున్న కారును మరో కారు ఢీ కొట్టింది. దీంతో మంత్రి కారు టైర్ ఊడిపోయింది. మంత్రి లక్ష్మణ్ స్వల్ప గాయాలతో సేఫ్‌గా బయటపడ్డారు. అసలేం జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో పలు కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన మంత్రి మెట్‌పల్లి పట్టణం నుంచి ధర్మపురి వెళ్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కారును మారుతీ నగర్ దగ్గర మరో కారు ఢీ కొట్టింది. దీంతో మంత్రి కారు ముందు టైరు ఊడిపోయింది. అదుపు తప్పిన మంత్రి కారు రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో మంత్రి కారు స్వల్పంగా ధ్వంసం అయ్యింది. మంత్రి లక్ష్మణ్ కూడా స్వల్ప గాయాలతో సేఫ్ గా బయటపడ్డారు. తర్వాత వేరే కారులో మంత్రి ధర్మపురికి వెళ్లారు. మంత్రి లక్ష్మణ్ కు పెను ప్రమాదం తప్పడంతో కార్యకర్తలు అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. కాగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు గతంలో యాక్సిడెంట్ జరగగా స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

## - కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**సూర్య రుద్రంగి**

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోనీ గ్రామ పంచాయతీ ఆవరణలో నలుగురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాది ముబారాక్, 6 లక్షల 66 వేల విలువ గల 19 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు, మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని తెలిపారు. రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగా మహిళ ప్రజలకు ఉచిత




ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 సిలిండర్, రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందన్నారు. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు. మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల్‌ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చెలకల తిరుపతి ఎంపీడీవో నటరాజన్ డిప్యూటీ తహసిల్దార్ మనోహర్ మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత – మనోహర్ నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగ నర్సయ్య, బైరి గంగ మల్లయ్య, గండి నారాయణ, పల్లి గంగాధర్ మాడిశెట్టి అభిలాష్, పిడుగు లచ్చిరెడ్డి, కేసిరెడ్డి నర్సారెడ్డి, సూర యాదయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# పీవీ నరసింహారావు జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

బహుభాషా కోవిదుడు భారతరత్న దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తెలంగాణ భవన్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మాట్లాడుతూ ప్రధానిగా దేశ ప్రజలకు సేవలు అందించిన పివి తెలంగాణ ప్రాంత వాసిగా ఇక్కడి ప్రజలకు గొప్ప వ్యక్తి అని, అనేక సంస్కరణలు రూపొందించి దేశానికి, తెలంగాణ ప్రాంత ప్రజలకు గర్వకారణమని అన్నారు.అలాంటి మహనీయున్నీ ప్రతి ఒక్కరు స్మరించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడూరి ప్రవీణ్,పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి,గజబింకర్ రాజన్న,మల్లారెడ్డి,తదితర నాయకులు పాల్గొన్నారు



# పివి నరసింహారావు 104వ జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**

ఎన్నో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన, బహుభాషా కోవిదుడు,మాజీ ప్రధాని పివి నరసింహారావు 104వ జయంతి వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు.దేశంలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన గొప్ప వ్యక్తి పీవీ నరసింహారావు అని గుర్తు చేశారు.దేశ ప్రధానిగా దేశ మంత్రిగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నో బాధ్య తలు నిర్వహించి దేశ ఆర్థిక మాంద్యాన్ని అదుపులో పెట్టిన గొప్ప వ్యక్తి అని కొని యాడారు.ఆయన అడుగుజాడల్లో కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని అన్నారు.

# నేడు హలో మాదిగ చలో కరీంనగర్ భారీగా తరలిరావాలి.

## - మాదిగ ఆఫీషియల్,ప్రొఫెసినల్స్,వెల్ఫర్స్ అసోసియేషన్ పిలుపు.

**సూర్య. ఇల్లంతకుంట.**

నేడు (ఆదివారం)హలో మాదిగ చలో కరీంనగర్ లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,లతో పాటు రాష్ట్రం లో వున్న మాదిగ ఎమ్మెల్యే లకు సన్మాన మహోత్సవ సభను నిర్వహించ తలపెట్టినట్లు, భారీగా తరలిరావాలని మాదిగ ఆఫీషియల్స్ ప్రొఫెసినల్స్,వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ వారు శనివారం ప్రకటనలో పిలుపునిచ్చారు.ఉమ్మడి కరీంనగర్ (సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి)జిల్లాలో ఉన్న సంస్థ మాదిగ మేధావులందరూ కరీంనగర్ లోని ఉన్నతి ఫంక్షన్ హాల్ అలుగునూర్ లో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని,ఉదయం 10.00 గంటలకు బైక్ ర్యాలీని కోర్టు చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం నుండి ప్రారంభమై ఉన్నతి ఫంక్షన్ హాల్ వరకు వుంటుందని తెలిపారు. మాదిగ నాయకత్వంచే కొనసాగుతున్న అన్ని సంఘాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు, కుల సంఘాలకు అంబేద్కర్ సంఘాలకు విద్యావంతులకు మేధావులకు, కళాకారులు, యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# బిజెపి నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం బిజెపి మండల కార్యవర్గాన్ని మండల అధ్యక్షుడు మాలోత్ లక్పతి నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మాడుగుల లింబద్రి, పిట్ల లక్ష్మణ్, గంగాధరి కుమార్, ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు, బట్టు పీడియా, కార్యదర్శిలు బాజిరెడ్డి రాజు, మాలోత్ పుష్పలత ,మాలోత్ మమత, జినుక ప్రతాప్, కోశాధికారి బానోత్ పెద్దరాజు లు, ఎన్నికయ్యారు.

# క్రమశిక్షణ,నిబద్ధతతో ప్రజల మన్ననలు పొందేలా పని చేయాలి

## - జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



పోలీసు సిబ్బంది క్రమశిక్షణ నిబద్ధతతో ప్రజల మన్ననలు పొందేలా పనిచేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పిలుపునిచ్చారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయ అవరణలోని పరేడ్ మైదానంలో జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ ,సివిల్ పోలీస్,హెూమ్ గాడ్స్ వీక్లీ పరేడ్ నిర్వహించారు.ఈ పరేడ్ కి జిల్లా ఎస్పీ హాజరై గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్,సిబ్బంది ప్రదర్శనని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ప్రతిరోజు ఉదయాన్నే కనీసం ఒక అరగంట వ్యాయామం చేయాలని,రెగ్యులర్ గా హెల్త్ చెకప్ చేసుకోవాలని సూచించారు.వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి క్రమశిక్షణ,యూనిటీగా ఉండడం, ఫిజికల్ ఫిట్నెస్ అలవాటవుతుందని పేర్కొన్నారు.క్రమశిక్షణతో డ్యూటీలు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందేలాగా పనిచేస్తూ పోలీస్ శాఖకి, జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని కోరారు.సిబ్బందికి ఏదైనా సమస్య వుంటే ఎప్పుడైనా తనను కలవవచ్చునని ఆయన అన్నారు. ఈ పరేడ్ లో అదనపు ఎస్పీ చంద్రయ్య,ఆర్.ఐ లు రమేష్, మధుకర్, యాదగిరి,సి.ఐ లు కృష్ణ, మొగిలి, మధుకర్, ఎస్.ఐ లు కిరణ్ కుమార్, వినిత రెడ్డి, జునైద్, శ్రవణ్ యాదవ్,ఆర్మ్డ్ సిబ్బంది, సివిల్ సిబ్బంది,హెూమ్ గార్డ్ లు పాల్గొన్నారు.

# పారిశుద్ధ కార్మికులకు దుస్తుల పంపిణీ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం నాగారం గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అప్పాల నాగభూషణం శనివారం ఉచిత దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగించి పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అప్సాన, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు సైండ్ల నాగరాజు, కాంగ్రెస్ నాయకులు బాస దేవరాజు, జనార్ధన్, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల ప్రదీప్, బాస పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు వెంటనే విడుదల చేయాలి

## - ప్రజా సంఘాల నాయకులు మల్లారపు అరుణ్ కుమార్

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలోని సిఐటియు అనుబంధం మధ్యాహ్న భోజన కార్మికులు ఎంఈఓ ఆఫీస్ ముందు శనివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మల్లారపు అరుణ్ కుమార్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపెల్లి మనోజ్ కుమార్, మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు, మెస్ చార్జీలు, ఎగ్స్ బిల్లులు గౌరవ వేతనం రాకపోవడంతో మధ్యాహ్న భోజన కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మధ్యాహ్న భోజన కార్మికులు కిరాణ షాప్ లల్లో అప్పులు చేసి పాఠశాలకి కావలసిన సరుకులు తెచ్చి వండుతున్నారని తెచ్చిన అప్పులకు మిత్తులు పెరుగుతున్నాయి తప్ప కార్మికులకు బిల్లులు రాలేనటువంటి పరిస్థితి ఉందన్నారు ఇప్పటికైనా మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేసి కనీస వేతనం 10,000 వేల రూపాయలు అమలు చేసి వారి సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేశారు లేని యెడల మధ్యాహ్న కార్మికులను అందరితో కలెక్టరేట్ ముట్టడించి ఉద్యమం ఉద్రిక్తం చేస్తామన్నారు. అనంతరం సిఐటియు అనుబంధం మధ్యాహ్న భోజన కార్మికుల కమిటీ వేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపెల్లి మనోజ్ కుమార్, మధ్యాహ్న భోజన కార్మికులు లక్ష్మి రాజవ్వ,ఎరవేణి భూదవ్వ, భారతి, దేవవ్వ, లక్ష్మి, గంగవ్వ, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ను వీడిన మాజీ సర్పంచ్

## - కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే..

**సూర్య బోయినపల్లి..**



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలతో పాటు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై బోయినపల్లి మండలం మల్కాపూర్ తాజా మాజీ సర్పంచ్ బి ఆర్ఎస్ నాయకుడు కొరేపు నరేష్ శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి ,మండల నాయకులు కొలుపుల ప్రవీణ్ పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

ఆదివారం 29 జూన్ 2025 4


# నిరుపేద విద్యార్థులకు ఉచితంగా బ్యాగుల పంపిణీ

**- 650 మంది విద్యార్థులకు రూ. 3 లక్షల విలువైన స్కూల్ బ్యాగులు పంపిణీ**

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి**

ప్రభుత్వ పాఠశాలలకు చెందిన నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగులను ఉచితంగా అందజేశారు. ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు ఎడ్యుకేషన్ కిట్లు అందించే విద్యార్థి దత్తత కార్యక్రమాన్ని శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల కన్వీనర్ డా. గొల్లపల్లి గణేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా ధర్మపురి, బీర్పూర్ మండలాలకు చెందిన 650 మంది నిరుపేద విద్యార్థినీ విద్యార్థులకు రూ. 3 లక్షల విలువైన స్కూల్ బ్యాగులను ముఖ్య అతిథిగా హాజరైన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్



కుమార్ చేతులమీదుగా అందజేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము, ధర్మపురి మండల విద్యాధికారిని సీతాలక్ష్మి, బీర్పూర్ మండల విద్యాధికారి నాగభూషణం, గొల్లపల్లి మండల విద్యాధికారి జమున దేవి, సెక్టోరియల్ ఆఫీసర్ మహేష్, పిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు ఆనందరావు, అమర్నాథ్ రెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, దాతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే నిరుపేద విద్యార్థులకు బ్యాగులు అందించిన దాతలు, కార్యక్రమ కన్వీనర్ గొల్లపెల్లి గణేశ్ లను పలువురు అభినందించారు.

# ఫారెస్ట్ అధికారి బంధువులమంటూ అటవీ భూములు కబ్జా

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అటవీ శాఖలోని ఓ అధికారి బంధువులం అంటూ కొందరు అక్రమార్కులు ఫారెస్ట్ లో భూముల ఆక్రమణకు పాల్పడుతున్నట్టు ప్రచారం జరుగుతుంది. బీర్పూర్ మండలం నరసింహులపల్లి శివార్లలోని రోళ్ళవాగుకు వెళ్లే మార్గంలో రోడ్డును ఆనుకొని అటవీ భూమి సుమారు 4 ఎకరాలు ఇదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కబ్జా చేసినట్టు తెలిసింది. ఇందులో ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు కూడా ఉన్నట్టు సమాచారం. ఇదే గ్రామానికి చెందిన ట్రాక్టర్లతో రాత్రి వేళల్లో భూమిని చదును చేసినట్టు చర్చ కొనసాగుతుంది. అయితే రాత్రి వేళల్లో అటవీ ప్రాంతంలో గస్తీ తిరిగే అటవీ



శాఖ అధికారులకు ట్రాక్టర్లు తిరిగిన శబ్దం వినిపించలేదా లేక వారి కనుసన్నలలోనే అటవీ భూముల కబ్జా తతంగం కొనసాగుతుందా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఫారెస్ట్ లో భూములు కబ్జా చేసిన అక్రమార్కులు అటవీ శాఖలోని కీలక బాధ్యతలు గల ఓ అధికారి తమ సమీప బంధువని చెప్పుకుంటున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు అటవీ భూములు కబ్జాకు గురికాకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**కఠిన చర్యలు తీసుకుంటాం**

**- డిఎఫ్వో రవి ప్రసాద్**

అటవీ భూములు కబ్జాలకు పాల్పడే వారు ఎంతటివారైనా వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. అటవీ శాఖలో ముఖ్య అధికారి తమ బంధువు అంటూ భూమి కబ్జా చేసిన విషయం నా దృష్టికి రాలేదు. ఈ విషయంలో ధర్మపురి రేంజ్ అధికారికి విచారణ చేయాలని ఆదేశించాం. వారి నివేదిక ఆదారంగా చర్యలు చేపట్టి అటవీ భూములు కబ్జా చేసినట్టు గుర్తిస్తే కబ్జాదారులను జైలుకు పంపిస్తాం

# పేరెంట్స్ కమిటీల అనుమతి లేకుండా ఫీజులు ఎలా పెంచుతారు

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

పేరెంట్స్ కమిటీల అనుమతి లేకుండా ఫీజులు ఎలా పెంచుతారు అని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్ అన్నారు. శనివారం జగిత్యాల పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద అఖిల




భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థల్లో పేరెంట్స్ కమిటీల అనుమతి లేకుండా అధిక ఫీజులు వసూలు, బుక్స్ నోట్ బుక్స్ యూనిఫాం బ్యాగ్స్ స్టేషనరీ మొదలగు అమ్మకాలను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఒకవైపు ప్రభుత్వం 25% ఉచిత విద్య కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదవడానికి అని చెప్పి అధికారులు దాన్ని అమలు చేయకుండా కనీస పర్యవేక్షణ లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విద్య వ్యాపారం చేసే యాజమాన్యాలపై చర్యలు తీసుకోక పోవడం కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలకు కొమ్ముకయడమే అని దుయ్య బట్టారు. విద్య వ్యాపారం జరుగుతున్న చూసి చూడనట్టు ఉండడం అదే విధంగా పాఠశాలలో పేరెంట్స్ కమిటీల అనుమతి లేకుండా ఫీజులు ఎలా పెంచుతారు అసలు కమిటీలు ఉన్నాయా పాఠశాలల్లో కనీస పర్యవేక్షణ కరువైందని తెలుస్తుంది. తల్లి తండ్రులు ఇకనైనా మేల్కొని తమ పాఠశాల నుంచి తమ కమిటీలో ఉన్నామా లేమా అసలు కమిటి ఉందా లేదా చైర్మన్ అధ్యక్షులు వంటి వారు ఉన్నారా లేదా ఉంటే ఎవరు ఫీజులు పెంపుకు అనుమతించారా లేదా తెలుసుకోని ఏఐఎస్ఎఫ్ అండతో పోరాటాలకు చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు రామచంద్ర, సంజయ్, కార్తీక్, విఘ్నేష్, శ్రీశాంత్, శ్రీకాంత్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ ప్లాన్ ఖర్చు ఇందిరమ్మ ఇళ లబ్ధిదారులకు భారం

**- ఉచిత ప్లాన్ కోసం ప్రభుత్వం జీవో జారీ చేయాలి**

**- మొహమ్మద్ ముజాహిద్**

**సూర్య కోరుట్ల రూరల్**



తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇల్లు పథకంలో రూ.ఐదు లక్షల వరకు ఇచ్చే రుణ సాయం పేదల కడపటి ఆశగా మారింది. అయితే ఇంటి నిర్మాణానికి అవసరమైన ఇంజనీరింగ్ ప్లాన్ ఖర్చు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు పెద్ద అడ్డంకిగా మారిందని యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్. సమాజ్ వాది పార్టీ తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ మొహమ్మద్ ముజాహిద్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పేదలు ప్లాన్ సిద్ధం చేయించేందుకు ఐదువేలు, ఏడువేల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. మున్సిపల్ మరియు పంచాయతీ ఇంజనీర్లు అందుబాటులో ఉన్నా ఉచితంగా లేదా తక్కువ ఖర్చుతో ప్లాన్ ఇవ్వడం లేదని ఆయన విమర్శించారు.ముజాహిద్ డిమాండ్ ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేసి మున్సిపల్ ఇంజనీర్లచే ఉచితంగా లేదా రూ ఐదువందలు నామ మాత్రపు చార్జీతో ప్లాన్ అందించాలన్నారు. ప్రైవేట్ ఇంజనీర్ల వద్ద ప్లాన్ తయారీని నిషేధించాలని కోరుతూ ఇది బీసీ ఎస్సీ మైనారిటీ పేదలకు మేలు చేస్తుందన్నారు ఇలా చేస్తేనే నిజమైన ప్రజా సంక్షేమం అని అన్నారు.

## సిపిఐ మండల కార్యవర్గం ఎన్నిక

**సూర్య పెగడపల్లి**



మండల సిపిఐ కార్యవర్గ ఎన్నిక శనివారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఇరుగురాల భూమేశ్వర్ అధ్యక్షతన నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. కార్యదర్శిగా శనిగరపు ప్రవీణ్, సహాయ కార్యదర్శిగా రాచర్ల సురేష్,గుడ్ల శ్రీనివాస్,కోశాధికారిగా దీకొండ రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి చేస్తామని, సమస్యలు ఉన్నంతకాలం పార్టీ ప్రజల కోసం పోరాటం చేస్తుందన్నారు.

## ఆధార్ కేంద్రం సేవలను పునః ప్రారంభించాలి

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలోని ఆధార్ కేంద్రంను పునః ప్రారంభించి ప్రజలకు సేవలు అందించాలని శనివారం కొడిమ్యాల మాజీ మండల బిజెపి అధ్యక్షులు, మరియు ఆర్టిఐ జిల్లా అధ్యక్షులైన అక్కపెల్లి రవీందర్ గారు మండల తహసీల్దార్ గారికి మరియు జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందించినట్లు తెలిపారు. గత కొన్ని రోజులుగా ఆధార్ సెంటర్ సేవలను కొనసాగించకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. ఆధార్ సవరణల నిమిత్తము ప్రజలు జగిత్యాల జిల్లా కేంద్రమునకు, మల్యాల మండల కేంద్రమునకు లేదా గంగాధర మండల కేంద్రమునకు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. సాధారణ పౌరులు ఇబ్బంది పడకుండా వెంటనే కొడిమ్యాల మండల కేంద్రంలో ఆధార్ సేవలు కొనసాగించాలని అందుకు తగుచర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో తెలిపారు.

## అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఘన స్వాగతం

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మొదటి సారి కోరుట్ల కు వచ్చిన సందర్భంగా అంబేద్కర్ యువ జన సంఘాల ఆధ్వర్యంలో ఘనస్వాగ తం పలికారు. ఈసందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, అంబేద్కర్ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ తో పాటు సంఘ నాయకులతో కలి సి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహేబ్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాల కొనసాగింపులో ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు . ఈకార్యక్ర మంలో అంబేద్కర్ సంఘాల రాష్ట్ర నాయకులు బలిజ రాజరెడ్డి, సీనియర్ నాయకుడు పసుల కృష్ణ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మణ్, నాయ కులు రాజనర్సయ్య, లక్ష్మీ నారాయణ, నరేష్, మురళి, రాజేష్ పాల్గొన్నారు.

## వ్యవసాయ విద్యుత్ మోటార్ల చోరీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట గ్రామపంచాయితీ పరిధిలోని గోపాల్ రావు పేట గ్రామ శివారు లో గల వ్యవసాయ పొలాల వద్ద గల అత్తినేని గంగాధర్, రౌతు శేఖర్, దావ శంకర్, కొల్లూరి రవీందర్, అత్తినేని గంగన్న అనే రైతులకు చెందిన 5 వ్యవసాయ విద్యుత్ మోటార్లను గుర్తు తెలియని దొంగలు శుక్రవారం రాత్రి సమయం లో దొంగతనానికి పాల్పడ్డట్లు భాధిత రైతులు తెలిపారు. పొలాల కు విత్తనాలు పెట్టి నార్లు వేసే సమయం కావడం తో రైతులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ మోటార్లు ఎత్తు కెళ్లడం తో నీరు లేక ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భాధిత రైతులు శనివారం జగిత్యాల రూరల్ పోలీస్ లకు ఫిర్యాదు చేశారు.

## డివిఎం సివిల్ సప్లై జితేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో రేషన్ షాపుల తనిఖీ

**సూర్య కొడిమ్యాల**



శనివారం రోజు డివిఎం సివిల్ సప్లై జితేంద్ర ప్రసాద్ కొడిమ్యల మండలంలోని పూడూరు అలాగే కొడిమ్యాల కేంద్రం లో గల రేషన్ షాపులను తనిఖీ చేయడం జరిగి ంది. ఇట్టి కార్యక్రమంలో డిఎం సివిల్ సప్లై వెంట డిటిసిఎస్ మల్యాల కట్ట శ్రీ కట్ట విష్ణు స్వామి ఫుడ్ ఇన్స్పెక్టర్ మల్యాల గిర్ధవర్ కొడిమ్యాల కరుణాకర్ పాల్గొన్నారు.

# సింగరేణి ప్రమాద బీమా పథకం దేశానికే ఆదర్శం

**-సింగరేణి ఉద్యోగి కుటుంబానికి రూ.1.2 కోట్ల ప్రమాద బీమా చెక్కు -ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు సింగరేణిలో అమలు జరుపుతున్న ఉచిత ప్రమాద బీమా పథకం కింద ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన ఒక కార్మికుని కుటుంబానికి రూ. 1.20 కోట్ల బీమా సొమ్ము చెక్కును రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లు అందజేశారు. శనివారం మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ చెక్కును మృతి చెందిన రామగుండం- 1 ఏరియాకు చెందిన సపోర్టు మెన్ పెంద్రి రంజిత్ కుమార్ భార్య లతకు అందజేశారు. సింగరేణి కార్మికుడు పెంద్రి రంజిత్ కుమార్ కు



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో శాలరీ ఖాతా ఉంది. ఇటీవల ఆయన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుడి నామి నీగా ఉన్న భార్య లతకు రూ. 1.2 కోట్ల ప్రమాద బీమా కింద చెల్లించడం జరిగింది. ఈ సందర్భ ంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ... సింగరేణి సంస్థలో అమ లు జరుపుతున్న రూ. 1.2 కోట్ల ప్రమాద బీమా పథకం ప్రభుత్వ రంగ సంస్థలకే గాక అన్ని రాష్ట్రాలకు ఆదర్శప్రాయమైందన్నారు. అనుకోని ప్రమాదంలో కార్మికుడు మృతి చెందినట్లయితే అతని కుటుంబం వీధిన పడకుండా ఆర్థిక భరోసా కల్పించడం కోసం ఈ పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సింగరేణి సీఎండీ నేనావత్ బలరాం, రెడ్కో వైస్ చైర్మన్, ఎండీ వినీల, ఎస్ బీఐ డీజీఎం నీలాక్షి సింగ్, రీజనల్ మేనేజర్ సురేష్ కుమార్, ఎగ్జి క్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్ డిఎం సుభాని, తదితరులు పాల్గొన్నారు.

## సెంటినరీ కాలనీ లోని వారసంతను అభివృద్ధి చేయండి

**-సిపిఐ మంథని నియోజకవర్గ కార్యదర్శి గౌతమ్ గోవర్ధన్ డిమాండ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లో గల పన్నూరు గ్రామపంచాయతీలో బుధవారం జరిగే వారసంత ప్రదేశాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ రామగిరి మండల కార్యదర్శి జూపాక రామచందర్ నేతృత్వంలో సిపిఐ బృందం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మంథని నియోజకవర్గ కార్యదర్శి గౌతమ్ గోవర్ధన్ గారు మాట్లాడుతూ " రామగిరి మండలంలోని పన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల బుధవారం జరిగే వారసంత ను అభివృద్ధి చేయా లని డిమాండ్ చేశారు వివిధ ప్రాంతాల నుంచి కూరగాయలను విక్రయించ డానికి అనేకమంది రైతులతో పాటు కొనుగోలుదారుడు వచ్చే మార్కెట్ కనుక వర్షాకాలంలో విక్రయదారులు మరియు కొనుగోలుదారులు ఎటువ ంటి ఇబ్బంది పడకుండా రేకుల షెడ్డును నిర్మించాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా ఈ వారసంతకు వచ్చి పోయే వారి కోసం యూరి నల్స్ సరిగా లేవని వాటిని మరోసారి పూర్తిస్థాయిలో నిర్మించి వినియోగం లోకి తీసుకురావడంతో పాటు ప్రతి వారం వాటిని శుభ్రపరిచే విధంగా గ్రామ పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రామ గిరి మండల ప్రజలు ప్రతి బుధవారం వచ్చే పన్నూరు వారసంత అభివృద్ధికి నోచుకోక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు థైబజార్ పేరిట పన్నులు వసూలు చేసే గ్రామపంచాయతీ అభివృద్ధి విష యంలో మాత్రం దృష్టి సారించకపోవడం సరికాదని అన్నారు గ్రామపంచా యతీ అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే ఈ వారసం తను అభివృద్ధి చేయాలని లేని పక్షంలో సిపిఐ రామగిరి మండ ల సమితి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి క్రాంతి, సాంబశివ రెడ్డి, సార రమణయ్య, టీ.మొండయ్య, ఎం సతీష్, కే రాజేందర్, గంధం శ్రీనివాస్, అజయ్, విష్ణువర్ధన్ ,చక్రి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పివి నరసింహారావు జయంతి వేడుకలు

**సూర్య- సుల్తానాబాద్**



భారత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహా రావు జయంతిని పురస్క రించుకొని పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్య ంలో స్థానిక నెహ్రూ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను ఘనం గా నిర్వహించారు. సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడు తూ బారత దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిన గొప్ప ఆర్థిక సంస్కరణ కర్త పీవీ నర్సింహారావు అని, దేశాభివృద్ధికి కృషి చేసిన కరీంనగర్ జిల్లా వాసి పీవి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాయిరీ మహేం దర్, మినుపాల ప్రకాష్ రావు, దామోదర్ రావు, పన్నాల రాము లు, బిరుదు కృష్ణ, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, మేకల పోశం, అమిరిశెట్టి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## డైరెక్టర్(పా) కు ఐఎఫ్టీయూ సమ్మె నోటీసు అందచేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో జూలై-09 వ తేదీన నిర్వహించే సమ్మె నోటీసు ను కొత్తగూ డెంలోని సింగరేణి ప్రధాన కార్యాల యంలో సింగ రేణి డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రు కు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న, కొత్తగూడెం రీజియన్ ప్రధాన కార్యదర్శి ఎన్.సంజీవ్ లు అందచేశారు. కేంద్రంలో బిజెపి ప్రభు త్వం కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జూలై-09 వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మె లో భాగంగా సింగ రేణి సంస్థలో కూడా సమ్మె నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## మరిచిపోయిన ఫోన్ ను ప్రయాణికునికి అప్పగించిన ఆర్టీసీ సిబ్బంది

**సూర్య మంథని**



బస్టాండ్ లో ప్రయాణికుడు మరిచి పోయిన సెల్ ఫోన్ ను మంథని ఆర్టీసీ సిబ్బంది అతనికి అందజే శారు. కమాన్పూర్ కు చెందిన సింగరేణి ఉద్యోగి జంగిలి శంకర్ మంథనిబస్టాండ్ లో ఫోన్ ను మరిచిపోయి భూపాలపల్లి బస్సుఎక్కి కొద్ది దూరం వెళ్లి,ఫోన్ కొరకు తిరిగి బస్టాండ్ కు వచ్చి ఆర్టీసీ సిబ్బందికి సమాచారం అందించాడు. బస్టాండ్ లో సెక్యూరిటీ విధులు నిర్వహిస్తున్న బొమ్మ శ్రీనివాస్ రెడ్డి, కంట్రోలర్ నార పోశయ్యలకు దొరికిన ఆ ఫోన్ ను ప్రయాణికునికి అందించారు. దాంతో అతను ఆర్టీసీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశాడు. పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను బస్టాండ్ లో ప్రయాణికునికి అందజేసిన ఆర్టీసీ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, పోశయ్య లను డిపో మేనేజర్ వి.శ్రావణ్ కుమార్, సెక్యూరిటీ అధికారి ఎం. సాగర్ రెడ్డి, పలువురు అభినందించారు.

## అడ్మిషన్లు పెంచేలా అధ్యాపకులు చర్యలు తీసుకోవాలి

**సూర్య మంథని**



బాలికల జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు పెంచేలా చర్యలు తీసుకో వాలని పెద్దపల్లి జిల్లా ఇంటర్ విద్యాధికారి కల్పన సూచించారు. శనివారం మంథని బాలికల జూని యర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతి అధ్యాప కులు విద్యార్థుల ఇంటికి వెళ్లి అడ్మిషన్స్ పొందేలా చూడాలన్నారు. ప్రభు త్వ సంస్థల్లో చదివిన వారికి ఇంజనీరింగ్ లో ఉచితంగా ప్రవేశం ఉంటుం దన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో అధ్యాపకులు, సిబ్బంది పాలొన్నారు.

## జర్నలిస్ట్ శివప్రసాద్ కు సన్మానం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



జర్నలిస్ట్ శివప్రసాద్ కు కాల్వ శ్రీరాంపూర్ మండలం తో పాటు స్వగ్రామం గంగారంలో అభినందనల వెల్లువ కొనసాగుతోంది. శనివారం కాల్వ శ్రీరా ంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని శివప్రసాద్ స్వగ్రామం ఊషన్నపల్లిలోని యాదవ కాలనీలో శాలువాలతో సన్మానించి స్వీట్లు తినిపించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు యూనియన్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా మా గ్రామ ముద్దు బిడ్డ బాలే శివప్రసాద్ ఎన్నిక కావడం ఎంతో అభినందనీయమన్నారు. జర్న లిస్టు వృత్తి సమాజంలో నిరంతరం కత్తి మీద సాములాంటిద ని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సామాన్యులకు అందేందుకు కృషి చేసే వృత్తి జర్నలిస్టు వృత్తి అన్నారు జర్నలిస్టు శివప్రసాద్ సూర్య దినపత్రికలో పని చేస్తూ మండ లంలోని సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులకు, ప్రభు త్వానికి తెలియ జేస్తూ వార్త కథనాలు రాయడం సంతోషిదాయ కమన్నారు. శివ ప్రసాద్ మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు సేవలు అందించాలని కోరా రు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్, యాదవ సంక్షేమ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు ముష్కే రవి, మాజీ వార్డు సభ్యులు చీర ఓదెలు, జంగిటి రాజయ్య, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ రానవేన రామ స్వామి, నాయకులు చీర్లంచ రవి, జునుమాల రాజ కొమురయ్య, జాల్ల రాజకు మార్, జునుమాల అశోక్, ముష్కే రాజయ్య, జునుమాల కుమార్, ఉమ్మల్ల లింగయ్య, గొడుగు శ్రీను, గొడుగు రాజు, గొడుగు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలు జిల్లా యంత్రాంగానికి దృష్టికి తీసుకెళ్తా

**-న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి కే. స్వప్న రాణి**

**సూర్య, సెంటినరీ కాలనీ**




ప్రభుత్వ పాఠశాలల్లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి విద్యనభ్యసించే విద్యార్థుల సమస్యలను తెలుసుకొని జిల్లా యంత్రాంగానికి తెలియ చేస్తానని పెద్దపల్లి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి కే.స్వప్న రాణి అన్నారు. శనివారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ను పరిశీలించారు. అలాగే పాఠశాల వ్యవస్థపై విద్యార్థిని విద్యార్థులను ఆమె అడిగి తెలుసు కున్నారు. అలాగే ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల సమస్య లను ప్రభుత్వ అదృష్టం తీసుకెళ్తానని ఆమె అన్నారు. ముఖ్యంగా విద్యార్థు లకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు పోక్సో చట్టం పై పూర్తిగా అవగాహన కలగాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి మంచి మార్కులు సంపాదించి ఇటు తల్లిదండ్రులకు అటు ఉపాధ్యా యులకు పేరు తేవాలని ఆమె అన్నారు. అలాగే ముందు నుండే ఒక ఏకాగ్రత సాధించి చదవబోయే విద్యను ముందుగానే నిర్ణయించుకోవాలని అని అన్నారు, అదేవిధంగా పిల్లలు కి ఇచ్చిన మెనూ ప్రకారం ఆహారం ఇస్తున్నారా లేదా అని పిల్లల్ని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో పిల్లలకు కావాల్సిన మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా చీఫ్ లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీనివాస్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ భాను కృష్ణ, సంకీర్తన, అడ్వకేట్లు హనుమాన్ సింగ్, శరత్ రమేష్ బాబు, ఝాన్సీ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫారెస్ట్ డిజిఎం కు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ శ్రీరాంపూర్ డివిజన్ కు బదిలీ అయిన ఫారెస్ట్ డిజిఎం ఏబి నారాయణ ను జీఎం సైదులు ఘనంగా శాలువాతో సన్మానించి, బోకే అందచేశారు. ఉద్యోగంలో బదిలీలు సహజమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ ఆఫీసర్ రమణ రెడ్డి, డేవిడ్ అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు, ప్రజల జీవితాలతో

# రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చెలగాటం

**- పెంచిన బస్ , పాస్ ల చార్జీలు తగ్గించాలి - బిఆర్ఎస్ పార్టీ ఆందోళన ఉధృతం చేస్తాం**

**- జెడ్పి మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**

సూర్య జగిత్యాల

టోల్ ఛార్జిల పేరుతో కేంద్రం, బస్ పాస్, బస్ ఛార్జిలతో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు, ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతుందని జగిత్యాల జిల్లా జెడ్పి మాజీ ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్ విమర్శించారు. పెంచిన బస్ పాస్, బస్ చార్జీలు తగ్గించాలనే డిమాండ్ తో జగిత్యాల ఆర్టీసీ డిపో ఎదుట బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి దావ వసంత ధర్నా నిర్వహించారు. పెంచిన చార్జీలు తగ్గించాలని కోరుతూ డిపో మేనేజర్కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ గత ప్రభుత్వం పాలన తీరుకు భిన్నంగా ప్రజా పాలనే ధ్యేయంగా ముందుకు వెళ్తామని, మార్పు దిశగా అడుగులు వేస్తామని ప్రగల్బాలు పలికిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బస్ పాస్, బస్ ఛార్జిల ధరలు పెంచి నిరుపేద విద్యార్థుల తల్లితండ్రులపై ఆర్థిక భారం మోపిందని విమర్శించారు. అరు గ్యారంటీలు, 420 హామీలతో గద్దెనెక్కి పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలపై భారం మోపడం దురదృష్టకరం అన్నారు. హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల నగరా మొగగానే రైతు భరోసా వేశారని, ఎగొట్టిన, ఇచ్చిన అర్హులకు అందని రైతు భరోసా నిధుల సంగతి ఏంటని వసంత రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విద్యార్థులకు అందించలసిన. 8వేల కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియాంబర్స్ బకాయిలు నేటికీ చెల్లించలేదని, బెస్ట్ అవైలబుల్ స్కూల్ లకు కోట్లల్లో నిధులు రావాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నర్తకంగా మారిందన్నారు. ఇవన్నీ ఇలా ఉంటే ములిగే నక్కపై తాటి పండు పడ్డ చందాన బస్ పాస్, బస్ ఛార్జిల పేరుతో భారం మోపడం సరికాదన్నారు. మహాలక్ష్మి పథకం లోని ఉచిత బస్ సౌకర్యం పై ప్రజలకే విరక్తి వచ్చే పరిస్థితి ఏర్పడిందని బస్ ల సంఖ్యను తగ్గించి, ఉచిత ప్రయాణం అమలు చేస్తుండడంతో ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందని వసంత ఆరోపించారు. స్కూటీలు జాడ లేదని, తులం బంగారం ఊసే లేదని, మహిళలకు రూ 2500/- పెన్షన్ నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. ఎదో ఒక పథకం నామ మాత్రంగా అమలు చేయడం, ఆ పథకం పేరున సంబరాలు నిర్వహించుకోవడం, అర్భాటలతో కాలం వెళ్ళదీయడం గా రాష్ట్రం లో పాలన సాగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు అయ్యే వరకు పోరాటం చెయ్యడంతో పాటు, ప్రజల సమస్యలు భుజాన ఎత్తుకొని బిఆర్ఎస్ పార్టీ ముందుండి పోరాటం చేస్తుండన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంకు పాలన చేతగాక కేసీఆర్ పై ఆయన కుటుంబ సభ్యులపై విమ ర్శలు చేస్తూ పబ్బం గడుపుకుంటుందని ధ్వజమెత్తారు. రాయికల్ పట్టణ శివారులోని ఇటిక్యాల సమీపంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల కు వెళ్లే విద్యార్థులు కళాశాల వరకు ప్రయాణ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారన్నారు. రింగ్ బస్ అనగా రాయికల్ మండలం లోని ఆలూరు, వీరాపూర్, ధర్మాజిపేట్, తాట్లావాయి, కట్కాపూర్, దావన్ పెల్లి, వస్తాపూర్, ఒడ్డె లింగాపూర్, కొత్త పేట్, మూట పెల్లి, భూపతిపూర్, రామోజీ పేట్, ఇటిక్యాల గ్రామాల మీదుగా బస్ సౌకర్యం కల్పిస్తూ, ప్రభుత్వ కళాశాల వరకు బస్ నడపాలని సైతం వినతిపత్రం సమర్పించారు. కళాశాల వేళల్లో బస్ నడపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్లు మహిపాల్ రెడ్డి సందీప్ రావు %దీ=వా% పార్టీ మండల పట్టణ అధ్యక్షులు తుమ్మ గంగాధర్ బర్కం మల్లేష్, అనిల్, తెలు రాజు, మాజీ జడ్పీటీసీ మహేష్, మాజీ ప్రజా ప్రతినిధులు దేవేందర్ నాయక్, తురగ శ్రీధర్ రెడ్డి, బుర్ర ప్రవీణ్ గౌడ్, జక్కుల తిరుపతి, సాయి కుమార్, మహేందర్, సీనియర్ నాయకులు కమలాకర్ రావు, గంగారెడ్డి, సాగి సత్యం రావు, చింతల గంగాధర్, నక్క గంగాధర్, ఎల్లా రాజన్న, కిషోర్, చాంద్, గంగిపెల్లి వేణు, రాజేందర్ గౌడ్, ఆదిరెడ్డి, శ్రీను, ముత్తయ్య, ప్రమోద్ మూలాస్తం శివ, ప్రసాద్, మహిళా నాయకులు అనురాధ, లక్ష్మి, సులోచన, యూత్ నాయకులు హరీష్, సన్నిత్ రావు, గంగారెడ్డి, ప్రతాప్, మధుకర్, ప్రణయ్, మదన్, పుధరి శ్రీను, మోహన్, షఫీ, బాలే చందు, భగవాన్, నవీన్, నరేష్, ముకిడ్, Brs పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## బాలికల పాఠశాలలో ఘనంగా గోరింటాకు సంబరాలు

సూర్య, రాయికల్



రాయికల్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఎన్నో ఔషధ గుణాలున్న గోరింటాకు ఈ ఆషాడ మాసంలో పెట్టుకోవడం వల్ల శరీరంలోని వేడిని తగ్గిస్తుందని,ఇది శుభానికి సూచన అని, అమ్మాయిల చేతులకు పెట్టుకున్న గోరింటాకు అందాన్ని, ఆనందాన్ని తీసుకు వస్తుందని మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు అన్నారు.సాధారణంగా ఇళ్లల్లో జరుపుకునే ఈ గోరింటాకు ఉత్సవాన్ని బాలికల పాఠశాలలోని ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు బాల బాలికలు అంతా ఒక కుటుంబం లాగా కలిసి,ఒక పండగ వాతావరణం లాగా జరుపుకోవడం శుభపరిణామమని ఆయన అన్నారు.అదేవిధంగా ఈ విద్యా సంవత్సరంలో నూతనంగా చేరిన విద్యార్థిని విద్యార్థులకు ఈ గోరింటాకు సంబరాలతో ఘనంగా స్వాగతం పలికారు.110 మంది విద్యార్థులు కొత్తగా చేరడం వల్ల మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ విద్యార్థుల చేరికతో మరింత ఉత్సాహంగా పనిచేస్తామని ఉపాధ్యాయులు తమ ఆనందాన్ని వెలిబుచ్చారు.సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పొన్నం రమేష్,రవీందర్,మల్లేశం,గంగ జమున, సత్యనారాయణ,అలీ రాజా,తిరుమల,గంగాధర్, వనిత, శివానందం, గంగాధర్,యాస్మిన్, ఫాతిమా, పద్మజ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి వర్యులకు గురుకులల సమస్యలపై వినతి పత్రం

సూర్య కోరుట్ల టౌన్



ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రివర్యులుగా బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటిసారి కోరుట్ల పట్టణానికి విచ్చేసిన సందర్భంగా మంత్రి వర్యులకు గురుకులాల రాష్ట్ర కమిటీ సభ్యులు గౌరుమంతుల సురేందర్,మరియు జగిత్యాల జిల్లా పేరెంట్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.దాంతోపాటు రాష్ట్రంలోని గురుకులాలలో ఉన్న సమస్యలు తెలియజేస్తూ హైదరాబాద్ గౌలిదొడ్డిలో బైపీసీ క్లాస్ ను తొలగించారు దానిని అక్కడనే కొనసాగించాలని,బాచుపల్లి కోడింగ్ స్కూల్లో పదవ తరగతి క్లాస్ ను తొలగించారు దానిని కూడా అక్కడే కొనసాగించాలని,మల్కాజ్గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ హైదరాబాద్ లో ఫిలిం థియేటర్ ఆర్ట్స్ కూడా తొలగించారు. దానిని కూడా ఏర్పాటు చేయాలని,థియేటర్ సార్ ను కూడా ఏర్పాటు చేయాలని తెలుపుతూ,ఫైన్ ఆర్ట్స్ స్కూల్లో వారం రోజుల నుండి పిల్లలకు తాగునీరు లేక పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు.వెంటనే మంచి నీరు ఏర్పాటు చేయాలని మంత్రికి తెలియజేయడం జరిగింది, రాష్ట్రంలో ఉన్న గురుకుల పాఠశాలలో ఎక్కడెక్కడ వాటర్ సమస్య ఉందో గుర్తించి అక్కడ మిషన్ భగీరథ వాటర్ ఏర్పాటు చేయాలి లేనియెడల ఆర్వో వాటర్ ఏర్పాటు చేయాలనీ,రాష్ట్రంలో గురుకుల పాఠశాల కోసం స్థలం కేటాయించిన వాటిలో వెంటనే పర్మినెంట్ బిల్డింగ్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోరుమంతుల సురేందర్,రాష్ట్ర కమిటీ సభ్యులు,జగిత్యాల జిల్లా పేరెంట్ కమిటీ సభ్యులు మోర్తటి శ్రీనివాస్,సాయికుమార్ వినతిపత్రం సమర్పించడం జరిగింది.

## తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ బాలుర పాఠశాలను సందర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్

సూర్య కోరుట్ల టౌన్



కోరుట్ల కల్లూరు రోడ్డులో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ బాలుర పాఠశాలను మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్తో కలిసి సందర్శించి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్కు డబుల్ రోడ్డు నిర్మాణానికి మంత్రికి వినతి

**- ఎమ్మెల్యే డాక్టర్ ఎమ్. సంజయ్ కుమార్**

సూర్య జగిత్యాల



హైదరాబాద్లో గనులు, కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ని కలిసి జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు కాబడ్డ అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ (ATC) ITIకి అనుబంధంగా ఉన్న కేంద్రానికి అప్రోచ్ డబల్ రోడ్డు మంజూరు చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన మంత్రి సంబంధిత అధికారి, తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండి శశాంక్తో మాట్లాడి, అప్రోచ్ రోడ్డు ఏర్పాటుకు మంత్రి సానుకూలంగా స్పందించారని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తెలిపారు.

## పిస్టల్ షూటింగ్ చాంపియన్ను అభినందించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

సూర్య జగిత్యాల



హైదరాబాద్లో ఇటీవల నిర్వ హించిన 11వ తెలంగాణా స్టేట్ షూటింగ్ చాంపియన్షిప్లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించిన రిజర్వ్ ఇన్స్పెక్టర్ సైదులు ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు. శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా అభి నందించి ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ శారీరక ధృఢతతోపాటు మానసిక స్థైర్యం కూడా అవసరమైన షూటింగ్ స్పోర్ట్స్లో విజయం సాధించడం గర్వకారణం అని అన్నారు. రాష్ట్రంలోని పలువురు ప్రతిష్టాత్మక షూటర్ల మధ్య పోటీలో ఈ మెడల్ గెలుచుకోవడం అత్యంత గర్వకారణమైన విషయం అన్నారు. పోలీస్ శాఖలో సేవలందిస్తూ, షూటింగ్లో ప్రతిభ చాటడం మన సిబ్బందికి ఆదర్శం అని, రానున్న రోజులో షూటింగ్ విభాగంలో మరిన్నీ పథకాలు సాధించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకొని రావాలని ఆకాంక్షించారు.

## ఉపాధ్యాయుల డిఏ బకాయలు చెల్లించాలి

సూర్య, రాయికల్

సిపిఎస్ ఉపాధ్యాయుల డిఏ బకాయలు ప్రతి నెల విడుదల చేసి, చెల్లించాలని పిఆర్టియు టిఎస్ రాయికల్ మండల శాఖ శనివారం జరిగిన సమావేశంలో ప్రభుత్వాన్ని కోరారు.ఒకే సారి చెల్లించాల్సిన డిఏ బకాయలు విడతల వారిగా ఇస్తున్నందున పెండింగ్ పెట్టకుండా వెంటనే ఉద్యోగుల ఖాతాలో జమ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, అసోసియేట్ అధ్యక్షులు కడకుంట్ల అభయ్ రాజ్, కార్యదర్శి చెట్పల్లి బాపురావు, సిలివేరి రమేష్, ఊసకోల రాములు పాల్గొన్నారు.

# సంయమనం పాటిస్తున్నా...సహనాన్ని పరీక్షించొద్దు

**-అక్రమార్కుల బండారం బయట పెడతా -ఎవరినీ వదిలే ప్రసక్తే లేదు - రసమయికి ఎమ్మెల్యే కవ్వంపల్లి హెచ్చరిక**

**సూర్య తిమ్మాపూర్**



గత బీఆర్ఎస్ హయాంలో అక్రమాలకు, ఆక్రమణలకు పాల్పడిన వారి భరతం పడతానని, ఎవరినీ వదిలే ప్రసక్తే లేదని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. శనివారం ఎల్ఎండీ కాలనీలో క్యాంపు కార్యాలయంలో తిమ్మాపూర్ మండలానికి చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ఆయన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతుంటే పనీ పాట లేని రసమయి బాలకిషన్ , అతని అనుచరులు అడ్డగోలుగా ఆరోపణలు చేస్తూ బురుదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత కాలంగా పథకం ప్రకారం అసత్యపు ఆరోపణలతో దుష్ప్రచారం కొనసాగిస్తున్నారని, అప్పుడప్పుడు ఖండించినా తీరుమార్చుకోవడం లేదన్నారు. ఇంతకాలం సంయమనం పాటిస్తూ వస్తున్నానని, ఇంకా సహనాన్ని పరీక్షించొద్దని కవ్వంపల్లి పేర్కొన్నారు. ఇక నుంచి ఎవరినీ వదిలి పెట్టే ప్రసక్తే లేదని ఆయన తేల్చి చెప్పారు. ఇప్పటికే బీఆర్ఎస్ నేతల అక్రమ కట్టడాలను, ఆక్రమణలు తొలగించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇక ముందు కూడా అలాంటి అక్రమార్కుల భరతం పడతానని ఆయన హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన దళిత బందులో అనేక అవకతవకలు జరిగాయని, బీఆర్ఎస్ కార్యకర్తలనే లబ్ధిదారులుగా ఎంపిక చేశారని, లంచాలు తీసుకొని యూనిట్లు ఇప్పించిన విషయం మానకొండూర్ నియోజకవర్గ ప్రజలందరికీ తెసుసని ఆయన పేర్కొన్నారు. దళిత బంధులో మూడు లక్షలు తీసుకొంటున్నారని సాక్షాత్తు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన విషయాన్ని ఆయన ఉటంకించారు. పదేళ్లు అధికారం కట్టబెడితే ఆటపాటలతోనే కాలంగడిపిన రసమయి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించిన పాపాన పోలేదని, పేదల సంక్షేమాన్ని గాలికొదిలారని ఎద్దేవా చేశారు. పదేళ్ల కాలంలో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఎన్ని కట్టించావో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్లు ఇవ్వలేని రస మయి కూడా పేదోళ్లకు ఇళ్లు ఇస్తుంటే జీర్ణించు కోలేక ఆ పథకం అమలుపై విషం చిమ్ముతు న్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నదని చెప్పారు. బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షునికి కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామంటే ఇంతకు మించిన పారదర్శత ఇంకేముందని ఆయన ప్రశ్నించారు. వాస్తవాలు తెలుసుకోకుండా వాగడం సరికాదన్నారు. పేదల సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం కావాలని, ఆ లక్ష్య సాధన కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన చెప్పారు. అమలులో ఉన్న ఉచిత బస్సు ప్రయాణాలపై బీఆర్ఎస్ వాళ్లు చెత్తవాగుడు వాగుతూ మహిళలను అవమానపరుస్తున్నారని ఆయన విమర్శించారు. ఉచిత విద్యుత్ ప్రయోజనాలను పేదలు పొందుతున్నారన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని దొడ్డు బియ్యానికి బదులుగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రైతులకు 2 లక్షల వరకు రుణాలను మాఫీ చేశామని, తాజా రైతు భరోసా కింద 9000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు.గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు కావడం గగనమయ్యేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక చెక్కుల మంజూరు వేగవంతమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు 16 విడతల్లో చెక్కులు మంజూరయ్యాయని ఆయన చెప్పారు. ఇప్పటి వరకు మానకొండూర్ నియోజకవర్గంలో 5557 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 14.98 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ఎల్ గౌడ్, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, సిరిగిరి రంగారావు,కుంట రాజేందర్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, రాములు యాదవ్, మాచర్ల అంజయ్య, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, కొత్త రాజిరెడ్డితోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు,సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పారా క్వాట్ హెర్బిసైడ్ (గడ్డి మందు) పై దేశవ్యాప్తంగా నిషేధం విధించాలని కలెక్టర్ కు వినతి

**సూర్య కరీంనగర్**



పారా క్వాట్ హెర్బిసైడ్ (గడ్డి మందు) పై దేశవ్యాప్తంగా నిషేధం విధించాలని హెల్త్‌కేర్ రిఫార్మ్స్ డాక్టర్స్ అసోసియేషన్ (HRDA) కరీంనగర్ శాఖ,డాక్టర్స్ అగైన్స్ట్ పెరాక్విడ్ పాయిజన్ (DAPP) కలిసి పారా క్వాట్ అనే హెర్బిసైడ్‌పై దేశవ్యాప్తంగా నిషేధం విధించాల్సిన అత్యవసర పరిస్థితుల గురించి కరీంనగర్ కలెక్టర్ పమెల సత్పతికి వినతిపత్రం సమర్పించారు. ఈ వినతి పత్రంలో వారు తెలియజేస్తూ పారా క్వాట్ అత్యంత విషపూరితమైన ఔషధంబీ 10-15 మి.లీ తాగిన కూడా మృతి సంభవిస్తుంది.ఇది చాలా వేగంగా గుండె, మూత్రపిండాలు, ఊపిరి తిత్తుల్ని దెబ్బతీసి మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ కు దారితీస్తుంది. ఈ గడ్డి మందు తీసుకొని దేశంలో చాలామంది అత్యంత సాధారణంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు . దీనికి విరుగుడు మందు లేకపోవడం కారణం చేత 50% నుంచి 90% వరకు రోగులు మృత్యువాత పడుతున్నారు. ఈ గడ్డి మందు పొలాలపై వేసే క్రమంలో తెలియకుండానే రైతుల ఊపిరితిత్తుల్లోకి వెళ్లి తీవ్రమైన అనారోగ్యాలకు గురి అవుతున్నారు పార్కిన్సన్స్ అనే వ్యాధి కూడా వస్తుందని చాలా రీసెర్చ్ సెంటర్స్ నివేదికలు తెలుపుతున్నాయి. హెచ్ఆర్డీఏ, డి ఏ పి పి ఇచ్చిన అభ్యర్థనలు: పారా క్వాట్ ఉత్పత్తి, అమ్మకం, నిల్వ, వినియోగంపై తక్షణ నిషేధం విధించాలి.మార్కెట్‌లో ఉన్న స్టాక్‌ను వెనక్కి తీసుకొని సురక్షితంగా నిర్వీర్యం చేయాలి. పారా క్వాట్ అమ్మకానికి కనీస వయసు 18 ఏళ్లు నిర్ణయించాలి. రైతులకు సురక్షిత ప్రత్యామ్నాయాలను ప్రోత్సహిస్తూ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.డీలర్లు విక్రయ రిజిస్టర్ నిర్వహించాలి, ఆధార్, భూమి పాస్‌బుక్ చెక్ చేయాలి. మానసిక సమస్యలు ఉన్న వ్యక్తులకు విక్రయం చేయకుండా అప్రమత్తంగా ఉండాలి. కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలి.పారా క్వాట్ విష ప్రయోగాలను పర్యవేక్షించేందుకు “పాయిజన్ రిజిస్ట్రీ” ఏర్పాటు చేయాలి.ఈ విష పదార్థాన్ని యూరప్, బ్రిటన్, బ్రెజిల్, చైనా, శ్రీలంక, దక్షిణ కొరియా లాంటి దేశాలు ఇప్పటికే నిషేధించా యి.ఇచ్చిన అభ్యర్ధనకు కలెక్టర్ సానుకూలంగా స్పందిం చారు. వెంటనే సంబంధిత ఉన్నతాధి కారులతో అవగాహన సదస్సు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ కేర్ రిఫార్మ్స్ డాక్టర్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షులు డా. బండారి రాజ్ కుమార్ (తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మెంబర్), ఉపాధ్యక్షులు డా. పి. గౌతమ్, ప్రధాన కార్యదర్శి డా. జి.ఎస్. శరణ్ పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ బాలికల ఇ-టెక్నో పాఠశాలలో

**- ఆషాడ మాసంలో గోరింటాకు సంబురాలు**

**సూర్య కరీంనగర్**




కరీంనగర్ పట్టణ కేంద్రంలోని అల్ఫోర్స్ బాలికల ఇ-టెక్నో పాఠశా లలో ఆషాడ మాస గోరింటాకు సం బురాలు ఘన ంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యాక్రమంలో అల్ఫోర్స్ విద్యాసంస్థ అధినేత డా.వి నరేందర్ రెడ్డి పాల్గొని గోరింటాకు ప్రత్యేకతను విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో విద్యా ర్థులు ఒకరి చేతులకు ఒకరు గోరింటాకు పెట్టు కుంటూ వారి ఆనందోత్సాహాలు జరుపుకున్నారు. పలువురు విద్యార్థులు ప్రదర్శిం చిన సాంస్కృతిక కార్యాక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఇటువంటి కార్యాక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులు మన సంస్కృతి, సాంప్ర దాయాల విలువలను తెలుసు కుంటారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ వేణుకు సీపీ ప్రశంసా పత్రం

**సూర్య, చొప్పదండి**




కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిదిలో అన్నీ పోలీస్ స్టేషన్ ల నుంచి మంచి ప్రతిభ కనిపించిన పోలీసు సిబ్బందిని కరీంనగర్ సీపీ గౌస్ అలం అభినందించారు. అందులో భాగంగా చొప్పదండి పోలీస్ స్టేషన్ నుండి హెడ్ కానిస్టేబుల్ వేణును అభినందిస్తూ సీపీ ప్రశంసా పత్రం అందచేశారు. ఈ సందర్భంగా చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్, చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ వేణుని అభినందనలు తెలియచేసారు.భవిష్యత్ లో మరింత ఉత్తమ ప్రతిభ తో మరిన్ని ప్రశంస లు అందుకోవాలని ఆకాంక్షించారు.అలాగే చొప్పదండి పోలీస్ స్టేషన్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ వేణుకి శుభకాంక్షలు తెలిపారు.

## చింతకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉమెన్ డెవలప్ మెంట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ వితరణ

**సూర్య కరీంనగర్**



ఉమెన్ డెవలప్ మెంట్ వెల్ఫేర్ సొసైటీ సంస్థ సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,చింతకుంటలో 250 LPH సామర్థ్యం, 500 లీటర్ల స్టోరేజీ కల్గిన R.O.ప్లాంటును సంస్థ ప్రధాన కార్యదర్శి జమున, చీఫ్ వాలంటీర్ ప్రవీణ్ చేతుల మీదుగా ప్రారంభించబడింది.ఈ ప్లాంట్ వలన 300 మంది విద్యార్థులకు నీటి సౌకర్యం చేకూరుతుంది.ఈ కార్యక్రమంలో సంస్థ బాధ్యులు, జమున,ప్రవీణ్ లకుబీ24 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు అందించిన శ్రీ జయప్రకాశ్ రెడ్డి, సత్తిరెడ్డి లకుబీ రెండు స్టీల్ వాటర్ క్యాన్లను అందించిన పాఠశాల ఉపాధ్యాయిని కె ఆండాళ్ లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాలువా కప్పి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత,రజిత,సదయ్య,వినోద్,లక్ష్మీ రాజ్యం, శ్రీనివాస్,ఇషాక్, కుమార్,అనిల్ కుమార్,రవీందర్, శ్రీహర్ష, సంతోష్ కుమార్,నలుమాచు చంద్రశేఖర్, స్వర్ణలత,ప్రతిభా రాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

**డేటా శాస్త్రంలో నైపుణ్యం కలిగించేందుకు**

## సత్యసాయి సేవా సంస్థ ముందుకు వచ్చింది

**సూర్య కరీంనగర్**



నేటి ఆధునిక ప్రపంచంలో సమాచార విశ్లేషణకు గల ప్రాధాన్యత దృష్టిలో ఉంచుకొని, యువతకు అవసరమైన నైపుణ్యాలను కలిగించేందుకు శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఎంతో వినూత్నంగా ముందుకు వచ్చింది. నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఉచిత డేటా శాస్త్ర శిక్షణను అందించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కోర్సు పూర్తిగా ఉచితంగా ఉండటం విశేషం. విద్యార్థులపై ఎటువంటి భారం లేకుండా, ప్రామాణిక శిక్షణతోపాటు ఉద్యోగ అవకాశాలకూ మార్గదర్శకత్వం ఇస్తున్న ఈ కార్యక్రమానికి ఇప్పటికే యువత నుంచి విశేష స్పందన లభిస్తోంది. ప్రాథమికంగా పైథాన్ అనే కంప్యూటర్ భాష, గణాంక విశ్లేషణ పరికరాలైన ఎస్క్యుఎల్, నివేదికల రూపకల్పన పద్ధతులు తదితర అంశాల్లో శిక్షణ ఉంటుంది.90 రోజుల ఈ శిక్షణ కాలం పూర్తయ్యే సమయానికి విద్యార్థులు స్వయంగా డేటా శాస్త్రవేత్తలుగా ఎదగగలిగే స్థాయికి చేరుకుంటారని నిర్వాహకులు తెలియజేశారు. శిక్షణ తరగతులు హైదరాబాదులోని శ్రీ సత్యసాయి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో ప్రత్యక్షంగా జరుగనున్నాయి. అర్హులైన అభ్యర్థులు 9052372023 నంబర్ కి ఫోన్ చేసి తమ పేరును ముందుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఎంపికైనవారికి మాత్రమే శిక్షణకు అవకాశం కల్పించబడుతుంది. చివరికి ఉద్యోగ రంగంలో నిలబడేందుకు అవసరమైన మృదు నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ కూడా ఈ కోర్సులో భాగంగా ఇవ్వనున్నారు.

## పాఠశాల విద్యార్థిని ,విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ

**సూర్య కరీంనగర్ టౌన్**



కృషి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రోజున రేకుర్తి లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ,విద్యా ర్థులకు నోటు బుక్కులు, పె న్నులు, బ్యాగులు, పలకలు, పెన్సి ల్లు , బల్పాలు 67 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు టీజీ ఎన్పీడీసీఎల్ డివిజనల్ ఇంజనీరు జంపాల రాజం, మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ ఎంఈఓ భద్రయ్య విచ్చేసి పంపిణీ చేసిన అనంతరం మాట్లాడుతూ విద్యార్థిలు ఆరోగ్యంగా ఉండి బాగా చదువుకొని అందరూ మంచి ఉద్యో గాలు సాధించాలని వారి కుటుంబాలకు అండగా ఉండాలని సమాజ సేవ చేయాలన్నారు కృషి యూత్ అసోసియేషన్ సామాజిక సేవ అభినందనీయ మని అన్నారు . ఈ కార్యక్రమంలో కృషి యూత్ అసోసియేషన్ ప్రతి నిధులు బండారీ చంద్రయ్య, దుర్గం లింగమూర్తి , దుర్గం సుబ్బులు శేఖర్, దుర్గం శ్రీనివాస్, జాడి అశోక్, గోళ్ళ హరిప్రసాద్,విష్ణు, ఎండి షఫీ, డి. శ్యాంసుందర్ , రమేష్ పాఠశాల టీచర్లు సుమలత కుమారస్వామి మొండయ్య సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం విష సర్పాలతో జర పైలం "రైతన్న"...!

**- విషసర్పాలతో జాగ్రత్తనే శ్రీరామరక్ష. - పచ్చని గడ్డిలో విషపురుగులు కాటేసే సమయం..**

**- జాగ్రత్తలు పాటిస్తేనే ప్రాణాలు పదిలం**



**సూర్య గంభీరావుపేట**

**వర్షాకాలం ప్రారంభం అయ్యింది. తొలకరి జల్లులు కురుస్తున్నాయి. రైతన్నలు పొద్దనక రాత్రనక పొలం వద్దకు వెళుతుంటారు. పొలాల వద్ద గట్ల వెంబడి పొలం మడ్లలో విష పురుగులు తిరుగుతుంటాయి. గమనించక విష సర్పాల బారిన రైతన్నలు పడుతూ ఉంటారు. విషసర్పాలతో పొంచి ఉన్న ప్రమాదంపై "సూర్య "అందిస్తున్న ప్రత్యేక కథనం....**

వర్షాకాలం ప్రారంభమైంది.రైతన్నలు వ్యవసాయ పనులు మొదలుపెట్టారు. ఖాళీ స్థలాలు, పొలం గట్లు, నీటి మడుగులు గడ్డి పిచ్చి మొక్కలతో అపరిశుభ్రంగా నిండి ఉంటాయి. పశువుల కొట్టాలు, గడ్డివాములు,పేర్చిన కట్టెలు, ఇతరత్రా ఖాళీ ప్రదేశాలలో విష పురుగులు విషసర్పాలు తిరుగుతూ ఉంటాయి. పొద్దునక రాత్రి అనక పొలాల చుట్టూ రైతన్నలు తిరుగుతూ ఉంటారు. విష సర్పాలను గమనించక రైతన్నలు తరచూ పాముకాటుకు గురవుతున్నారు. పొలాల వద్ద పాముకాటుకు గురైన రైతన్నలు సకాలంలో వైద్యం అందకపోతే ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంటుంది. విష సర్పాలు కాటేస్తే వెంటనే ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రికి తరలించాలి.

**- రైతన్నలు ఈ జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి.**

రైతులు పొలాల్లో పనిచేస్తున్నప్పుడు విష సర్పాల నుండి జాగ్రత్తగా ఉండాలి. వర్షాకాలంలో పాముల విడత ఎక్కువగా ఉంటుంది కాబట్టి రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. చేతులు కాళ్లకు తొడుగులు ధరించాలి. పొలాల్లో తిరిగేటప్పుడు కర్రతో తనిఖీ చేస్తూ వెళ్లాలి. రాత్రి వేళల్లో పొలాల్లో తిరగడం మానుకోవాలి. రాత్రి సమయంలో పొలాల దగ్గరికి వెళ్లాల్సి వస్తే టార్చ్ లైట్ తప్పకుండా వెంట తీసుకువెళ్లాలి. పాములు కరిచినప్పుడు వాటిని రెచ్చగొట్టకుండా దూరంగా ఉండాలి. పాము కాటుకు ఎవరైనా గురైతే వెంటనే వైద్య సహాయం అందించాలి. పొలాల గట్ల వెంబడి, పొలం చుట్టూ గడ్డి పిచ్చి మొక్కలు ముళ్ళ కంపలు, రాళ్ళకుప్పలు లేకుండా చూసుకోవాలి. పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలి.

**- ప్రమాదకరమైన పాములు..**

నాగుపాము త్రాచు పాము రక్తపింజర కట్లపాము తేళ్లు జెర్రీలు చాలా ప్రమాదకరం. వీటి కాటుకు గురైతే బాధితులకు సరైన సమయంలో వైద్యం అందకపోతే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

**- గుర్తించండిలా...**

పాము కాటు శరీరం పైన పడిందా లేదా అని గమనించాలి. శరీరం పైన కాటు వేస్తే ఎన్ని గాట్లు పడ్డాయో చూడాలి. త్రాచు పాము కట్లపాము రక్తపింజర కాటు వేస్తే రెండు ఘాట్లు పడతాయి. ఇవే చాలా ప్రమాదకరం. రెండు కంటే ఎక్కువగా ఘాట్లు కనిపిస్తే అది సాధారణ పాములుగా గుర్తించవచ్చు.

**- మూఢనమ్మకాలు వీడాలి**

గతంలో ఆధునీక వైద్యం అందుబాటులో లేనికాలంలో నాటు వైద్యాన్ని మంత్రాలు ఆకు రసం చెట్ల మందులను ఆశ్రయించి మూఢనమ్మకాలపై విశ్వాసంతో ప్రాణాలు విడిచేవారు. ప్రస్తుతం అన్ని ప్రభుత్వ



ఆసుపత్రుల్లో పాము కాటు మందులు అందుబాటులో ఉన్నాయి. ప్రమాదవశాత్తు పాముకాటుకు గురైన వెంటనే బాధితుడిని సకాలంలో ఆసుపత్రికి తరలిస్తే ప్రాణాలు కాపాడవచ్చని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.

**- మూఢనమ్మకాలతో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు.**



మూఢనమ్మకాలతో ప్రాణాల మీదకు తెచ్చుకో వద్దు.,విష పురుగులు విష సర్పాల కాటుకు గురికాకుండా రైతన్నలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా పాము కాటు వేస్తే ఎలాంటి ఆందోళన చెందవద్దు. పాము కాటుతో భయాందోళనకు గురైతే గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంటుంది. బాధితుడి నాడి వ్యవస్థ పై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. పాము కాటును నిర్లక్ష్యం చేయవద్దు. పాము కాటు వేసిన వెంటనే వైద్యుడిని ఆశ్రయించి చికిత్స పొందాలి. సకాలంలో బాధితుడుని ఆసుపత్రికి తీసుకువస్తే ప్రమాదం తప్పుతుంది. పాము కాటుకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు అందు బాటులో ఉన్నాయి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

**- డాక్టర్ సృజన్. సిహెచ్ సి,**
**సూపరిండెంట్, గంభీరావుపేట.**




# పారమిత వరల్డ్ స్కూల్‌లో ఘనంగా శుభారంభ్ ఉత్సవం

**సూర్య కరీంనగర్**

కొత్త విద్యార్థులు ఉత్సాహంతో ఉప్పొంగుతూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ, రకరకాల ఆటలతో స్థానిక అల్గునూర్ లోని పారమిత వరల్డ్ స్కూల్ ప్రాంగణంలో విద్యార్థులు శుభారంభ్ పేరుతో నూతన విద్యార్థులకు స్వాగతం పలికారు .ఈ ఫ్రెషర్స్ డే పార్టీ కార్యక్రమం పూర్వ విద్యార్థులు తమ తోటి నూతన విద్యార్థులతో శాశ్వత సంబంధాలను ఏర్పరచుకోవడానికి వీలు కల్పించింది.ఈ కార్యక్రమంలో ముందుగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన పారమిత పాఠశాల చైర్మన్ ఈ. ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తరువాత హాస్టల్ విద్యార్థులు తమ అనుభవాలను అందరితో పంచుకుంటూ, పారమిత పాఠశాలలో విద్యా జీవితం ఎలా ఉపయోగకరంగా మారిందో వివరించారు. .అనంతరం విద్యార్థులు స్వాగత జానపద నృత్యాలతో, పాటలతో ఎంతగానో ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన పారమిత విద్యాసంస్థల చైర్మన్ ఈ ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఒకరినొకరు తెలుసుకోవడం, బృంద స్ఫూర్తిని పెంపొందించడం ,నాణ్యమైన విద్యను అందించడంలో మరియు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడంలో పారమిత పాఠశాల నిబద్ధతను కలిగి వుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ ప్రసూన, వి యు ఏం ప్రసాద్, అనుకర్ రావు, వినోద్ రావు, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్ -11 విజయవంతం చేద్దాం

**- జిల్లా ఎస్పీమహేష్ బి. గితే**

**- చిన్న పిల్లలతో వెట్టిచాకిరి చెపిస్తే క్రిమినల్ కేసులు తప్పవు**

**- బాలకార్మికులు కనిపిస్తే పోలీస్ లకు సమాచారం అందించండి**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం జులై 1 నుండి 31తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ -11కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పిలుపునిచ్చారు. ఆపరేషన్ ముస్కాన్-11కార్యక్రమంలో భాగంగా ఎస్పి శనివారం వివిధ శాఖల అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ స్మైల్ -11లో పాలుపంచుకొంటున్న ప్రతి ఒక్క అధికారి సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకోని బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా విధులు నిర్వహించాలన్నారు.ప్రతీ ఒక్కరి జీవితంలో బాల్యం అమూల్యమైనదని దానిని అనుభవించటం ప్రతీ పౌరుని హక్కు అని పేర్కొన్నారు.క్షణికావేశంలో, తొందరపాటు తనంతో చిన్న చిన్న విషయాలకే పిల్లలు తల్లి దండ్రులను విడిచి ఇంటికి దూరంగా ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అవకాశాన్ని ఆసరాగా తీసుకొని కొందరు పిల్లలతో ప్రమాదకర పనులు చేయిస్తూ వారి జీవితాలతో ఆడుకుంటున్నారని, అలాంటి వారిని గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.సిరిసిల్ల,వేములవాడ డివిజన్ స్థాయిలో ఒక మహిళా ఎస్సై నలుగురు సిబ్బంది, వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో ఏర్పాటు చేసిన రెండు బృందాలు జిల్లాలో పిల్లలతో పనిచేసే అవకాశాలు ఉన్న పలు పరిశ్రమలు,హోటల్స్,వ్యాపార సముదాయాలు, గోదాములు,మెకానిక్ షాపులు,హోటల్స్, ఇటుక బట్టీలు తదితర ప్రాంతాల్లో వ్యూహాత్మక తనిఖీలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలలకు వెళ్లకుండా వివిధ కారణాల వల్ల డ్రాపౌట్ అయిన పిల్లల తల్లి దండ్రులకు నచ్చ చెప్పి తిరిగి వారిని పాఠశాలకు పంపే ఏర్పాటు చేసి కొత్త జీవితాన్ని ఇవ్వాలన్నారు.ఎక్కడైనా బాల కార్మికుల కనిపిస్తే పోలీస్ లకు సమాచారం అందించాలని ఎస్పి విజ్ఞప్తి చేశారు.18సంవత్సరాల లోపు పిల్లలతో పని చేయిస్తున్న వారిపై 2024 సంవత్సరంలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ లో 21 మందిపై క్రిమినల్ కేసులు,ఈ సంవత్సరం జనవరిలో నిర్వహించిన అపరేషన్ స్మైల్ కార్యక్రమంలో 08 మందిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని ఈసందర్భంగా గుర్తు చేశారు. ఈసమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య,సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డి డబ్ల్యు ఓ లక్ష్మీరాజాం, డిఆర్డిఓ శేషాద్రి, సి.ఐ లు నటేష్,నాగేశ్వరరావు,అసిస్టెంట్ లేబర్ అధికారి నజీర్ హమ్మద్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ నయుమ్ జహా, విద్య శాఖ అధికారులు కోర్డినేటర్ సతీష్ కుమార్,షీ టీం ఏఏఎస్ఐ ప్రమీల,పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# మంథని ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

**- అభివృద్ధి పనులలో భూములు కోల్పోయే రైతులకు న్యాయమైన పరిహారం అందిస్తాం**

**- పారిశ్రామిక వాడ ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాల కల్పన**

**- మంథని పట్టణంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**సూర్య మంథని**

మంథని ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. శనివారం మంథని పట్టణంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మంథని ప్రాంతంలో మౌలిక సదుపాయాల పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలని సీఎం, రోడ్లు భవనాల శాఖ మంత్రి సహకారంతో కృషి చేస్తున్నామని అన్నారు. గోదావరి నదిపై మంథని నుంచి శివారం వరకు 125 కోట్లతో చేపట్టిన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు,162 కోట్ల రూపాయలతో మంథని పట్టణానికి 9.4 కిలోమీటర్ల మేర 4 లైన్ రింగ్ రోడ్డు పనులకు, 22 కోట్లతో 50 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులకు భూమి పూజ చేశామని అన్నారు. హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం, రింగ్ రోడ్డులో భూములు కోల్పోయే రైతులకు నష్టపరిహారం అందించి అందరికీ న్యాయం చేస్తామని అన్నారు. హై లెవెల్






బ్రిడ్జి, రింగ్ రోడ్డు వల్ల మంథని, మంచిర్యాల, చెన్నూరు, మహారాష్ట్ర రాకపోకల పెరుగుతాయని అన్నారు. హై లెవెల్ బ్రిడ్జి వల్ల వాణిజ్యం పెరుగు తుందని, దీని నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి కోరారు. మంథని పట్టణంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడేలా అన్ని హంగులతో నూతన ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని అన్నారు. న్యాయవాదుల కోరిక మేరకు మంథని పట్టణంలో జ్యుడీషియల్ క్వార్టర్స్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. మంథని ప్రాంతంలో పారిశ్రామిక వాడ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ చేసి,పరిశ్రమలు ఆకర్షించి స్థానికంగా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. మంథని ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, అభివృద్ధి పనులకు అవరోధాలు సృష్టించ వద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. సురేష్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కరణల ద్వారా దేశానికి ఖ్యాతి పెంచిన పివి

**సూర్య, హుజురాబాద్**

ఆర్థిక సంస్కరణల ద్వారా దేశాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా దేశం ఖ్యాతిని పెంచిన గొప్ప మహనీయుడు మాజీ ప్రధాని, స్వర్గీయ పివి నరసింహారావు అని పలువురు స్మరించుకున్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని బోర్నపల్లి క్రాస్ రోడ్ వద్ద పివి సేవా సమితి, అలయన్స్ క్లబ్ అధ్వర్యంలో భారత రత్న, భారత మాజీ ప్రధాని పివి నరసింహారావు 104వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పివి ఫ్లెక్సీ కి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పివి బహుభాషా కోవిదుడని, ప్రపంచం గర్వించదగిన మహనీయుడు అని, ఆయన మన తెలంగాణ బిడ్డ కావడం మనకు గర్వ కారణం అని, కేంద్రం ఆయనకు భారత రత్న ఇవ్వడం మనకు ఇచ్చినట్లేనని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ



కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పివి సేవా సమితి అధ్యక్షుడు తూము వెంకట రెడ్డి, మాజీ కౌన్సిలర్ తోట రాజేంద్ర ప్రసాద్, న్యాయవాది ముక్కెర రాజు, ఐఎంఎ నాయకులు, డాక్టర్ రామలింగ రెడ్డి, అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు బత్తుల మనోజ్ కుమార్, డాక్టర్ తొగరు విద్యాసాగర్, డాక్టర్ ప్రదీప్ రావు, ఏఎస్ఐ బండ సంపత్ రెడ్డి, రిటైర్డ్ పిడి కొన్ని రాజి రెడ్డి, జి. శ్రీనివాస్, పల్కల ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, కాసర్ల శ్రీహరి, మురికి గౌరి శంకర్, వేల్పుల ప్రభాకర్, రాజమొగిలి, కలకోటి కిషన్ రావు, రావుల తిరుపతి రెడ్డి, సాగి శివ ప్రసాద్ రావు, ఓ%శీ% నమ:శివాయ, పంజాల సుధాకర్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**- కిట్స్ కళాశాలలో....**

మాజీ ప్రధాని, స్వర్గీయ పివి నరసింహారావు 104వ జయంతి వేడుకలు సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పివి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ డాక్టర్ వి. రాజేశ్వర రావు, ఐవి. నరేష్, ఐవి. రమేష్, పి. శ్రీనివాస్, రమణారావు, గుప్తా, రమేష్, డాక్టర్ బి.పి రమేష్, డాక్టర్ యోగేష్ పుండలిక్, డాక్టర్ ఎన్. శశికళ, డాక్టర్ జి. మల్లయ్య పాల్గొన్నారు.

## సాధారణ ప్రసవానికే మొగ్గు చూపాలి

**- జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి**

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత ఇస్తామని అన్ని రకాల సేవలకు సిబ్బంది సిద్ధంగా ఉన్నారని జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి అన్నారు.శనివారం కోరుట్ల ప్రభుత్వ ఆస్పత్రికి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.గర్భిణీ మహిళల కు సేవలు ఏవిదంగా అందుతున్నాయని,వారికి ఎలాంటి ఇబ్బంది కలిగిన తమను సంప్రదించాలని వారికి సూచించారు. గర్భిణీ స్త్రీలను అడిగి వారి సమస్యలపై ఆరా తీశారు.తల్లి పిల్లల ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. పి హెచ్ సి ల వైద్యులు, ఆశవర్కర్,ఏ ఎన్ ఎం ,సూపర్ వైసర్ ల పనితీరు గురించి తెలుసు కున్నారు. మహిళలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు కుడా నిర్వహిస్తామని తెలిపారు. గర్భిణీ స్త్రీలను,ప్రసవాలు జరిగిన వారిని కలిసి వసతుల గురించి ఆరాతీశారు.102 సేవలు వాటి రూట్ మ్యాప్ గురించి తెలుసుకున్నారు.సమీక్ష సమావేశం నిర్వహించి అనంతరం అన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఏరియా ఆసుపత్రి సూపరెండేంట్ సునీత రాణి, వైద్యురాలు విజయలక్ష్మి సూపర్వైసర్ ధనుంజయ్, ఫార్మాసిస్ట్ ఉదయ్ ప్రసాద్,ఏ ఎన్ ఎం లు,ఆశ కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాద భీమా 10లక్షలుకు పెంచిన ఘనత కాంగ్రెస్ సర్కార్‌దే

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**4సూర్య, చొప్పదండి**

రాష్ట్ర ప్రభుత్వం మహిళ సంఘాలలో ఉన్న సభ్యులకు ప్రతిష్టాత్మకంగా కల్పించిన ప్రమాద భీమా పథకంలో భాగంగా మండలంలోని దేశాయిపేట గ్రామానికి చెందిన కట్టెకొల సౌమ్య కరెంట్ షాకుతో మృతి చెందగా వారి తల్లి భాగ్యలక్ష్మికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం 10 లక్షల రూపాయల ప్రమాద భీమా చెక్కును శనివారం అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్వయం సహాయక గ్రూపు మహిళలకు ప్రమాద భీమా పరిహారాన్ని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. మహిళల కోసం ఎన్నో మంచి కార్యక్రమాలను చేపట్టుతున్నామని ఒక్క రూపాయి తీసుకోకుండా పూర్తిగా లోన్ భీమా, ప్రమాద భీమా స్కీమ్ ను స్త్రీనిది సెర్ప్ ద్వారా అందిస్తూ ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్త్రీనిది రీజినల్ మేనేజర్ ఎస్ కె. మదార్, ఏపీఎం నర్మద, ఏఎం సాయి చరణ్,సీసీ Siva చంద్రనారాయన ,శ్రీనివాస్,పర్శరములు, లక్ష్మణ్ విఓఏ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



## చాకలి ఎస్సీ సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షులుగా రాగళ్ల కుమార్

**సూర్య రామడుగు /పెగడపల్లి**



చాకలి ఎస్సీ సాధన సమితి జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులుగా పెగడపల్లి మండలం నామాపూర్ గ్రామానికి చెందిన రాగళ్ల కుమార్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షురాలు కొత్తకొండ లక్ష్మి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాగల్ల కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు చాకలి ఎస్సీ సాధన సమితి హక్కుల ఉద్యమం కోసం తాను ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనకు ఈ పదవిని కట్టబెట్టినందుకు తోడ్పాటు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



## నవతరం, యువతరం చేతుల్లోనే దేశ భవిష్యత్..

**- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

నవతరం, యువతరం చేతుల్లోనే దేశ భవిష్యత్.. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ దేశ భవిష్యత్తు నవతరం, యువతరం చేతుల్లోనే ఉందని, ఆడవాళ్లు మగవాళ్లు అనే బేధం లేకుండా ప్రతి ఒక్కరు తమ ప్రతిభను చాటుకొని ఉద్యోగాల్లో రాణించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు.పట్టణంలోని కట్కం సంగయ్య ఫంక్షన్ హాల్లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళా లో 1756 మంది విద్యార్థులు పాల్గొన్నారు..దేశ భవిష్యత్తు నవతరం, యువతరం చేతుల్లోనే ఉందని, ఆడవాళ్లు మగవాళ్లు అనే బేధం లేకుండా ప్రతి ఒక్కరు తమ ప్రతిభను చాటుకొని ఉద్యోగాల్లో రాణించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. పట్టణంలోని కట్కం సంగయ్య ఫంక్షన్ హాల్లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళా ద్వారా 556 యువతకు ఉపాధి కల్పించారు.యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని తమ స్కిల్స్ ను ఉపయోగించి దేశ పునర్నిర్మాణానికి అవసరమైన మేధోసంపత్తిని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. జాబ్ ప్రొఫైల్స్ రోజురోజుకు మారిపోతున్నాయని కృత్రిమ మేదస్సు ద్వారా సరికొత్త ప్రపంచం ఆవిష్కరణం కానుందని తెలిపారు. 30 ఏళ్ల క్రితం చైనా, ఇండియా స్థూల ఉత్పత్తిలో తలసరి ఆదాయంలో సరి సమానంగా ఉండేవన్నారు. కాలక్రమమైన చైనా అభివృద్ధి చెందిన దేశంగా వృద్ధి సాధించిందన్నారు. జాబ్ మేళాలో ఏ ఉద్యోగం సాధించిన జాయిన్ కావాలని, హైదరాబాదులో మహిళలకు ఏ అవసరం ఉన్న తనను సంప్రదించాలని సాయం అందించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే సంజయ్ హామీ ఇచ్చారు.75 కంపెనీలకు చెందిన ప్రతినిధులు ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేసి కేటగిర్లవారీగా నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఐటీ, ఫార్మా, ఫైనాన్స్, బ్యాంకింగ్ రంగాలకు చెందిన కంపెనీలు జాబ్ మేళాలో పాలుపంచుకున్నాయి.

## సురభి కాన్వెంట్ హై స్కూల్లో మెహందీ (మైదాకు) సంబరాలు

**సూర్య గంగాధర**



గంగాధర మండలం మధుర నగర్ సురభి కాన్వెంట్ హై స్కూల్లో శనివారం మెహంది సంబరాలు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు . పాఠశాల ఆవరణలో విద్యార్థినీలు మైదాకు పెట్టుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల కారస్పాండెంట్ వీరేశం మాట్లాడుతూ ఆషాడ మాసంలో వర్షాలు కురవడం వల్ల శరీరంలో ఉన్న వేడిని తగ్గించేందుకు మైదాకు ఎంతో ఉపయోగపడుతుందని పాఠశాల కరస్పాండెంట్ వీరేశం పేర్కొన్నారు. ఆషాఢ మాసం చాలా విశిష్టత మైనదని, ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉంటుందని, ఈ మాసంలో చాలామంది మహిళలు ప్రకృతి ఒడి అందాన్ని ఆస్వాదించాలనుకొని మహిళలు మైదాకు పెట్టుకుని ఆనందాన్ని పొందుతారన్నారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చిప్ప వీర నర్సయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుపేదల ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి

## లబ్ధిదారునికి రూ. 2 లక్షల 40 వేల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

**సూర్య గంగాధర**



నిరుపేదల ఆపన్న హస్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి తోడ్పడుతుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం మధురానగర్ గ్రామానికి చెందిన విశ్వనాథం శ్రీనివాస్ కుమార్తె అనారోగ్యంతో బాధపడగా ఆసుపత్రిలో చికిత్స చేయించారు. చికిత్స నిమిత్తం దాదాపు ఆరు లక్షల రూపాయలు ఖర్చయింది. చికిత్స అనంతరం శ్రీనివాస్ ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు. శ్రీనివాస్ పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రద్ధ తీసుకొని ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద రూ.2 లక్షల 40 వేల ఆర్థిక సాయం మంజూరు చేయించారు. కరీంనగర్ లోని నివాసంలో శ్రీనివాస్ కు చెక్కును అందజేశారు. ఆపద సమయంలో తమను ఆదుకున్న ఎమ్మెల్యేని సత్యం కు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపాడు.

## పరిశుభ్రత వల్ల బహుళ ప్రయోజనాలు

**సూర్య, హుజురాబాద్**




రేపటి పౌరులైన విద్యార్థులు బాల్యం నుండే పరిశుభ్రత పట్ల అవగాహన ఉండాలని, దాంతో బహుళ ప్రయోజనాలు కలుగుతాయని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలో 27వ వార్డులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం జరిగింది. వార్డులోని పలు ప్రాంతాల్లో చెత్తాచెదారాన్ని తొలగించారు. అనంతరం న్యూ శాతవాహన హైస్కూల్ లో విద్యార్థులకు స్వచ్ఛ హుజురాబాద్ పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ హుజురాబాద్ పరిశుభ్రత కోసం కార్మికులకు ప్రజలు సహకరించాలని అన్నారు. బాల్యం నుండే పరిశుభ్రత పట్ల పిల్లలకు అవగాహన ఉండాలని అన్నారు. అనంతరం ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ పరిశుభ్రత అందరూ బాధ్యతగా అలవర్చుకోవాలని అన్నారు. ఆరో గ్యంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. ఈ సంద ర్భంగా పిల్లలకు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వకులాభరణం వెంకటేశ్వర్లు, పరాంకుశం కిరణ్ కుమార్, మేనేజర్ భూపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పీవీ నరసింహారావు జయంతి వేడుకలు

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్నా రెడ్డి**

**సూర్య రామడుగు**



స్వర్గీయ పీవీ నరసింహరావు జయంతి వేడుకలను శనివారం రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని గాంధీభవన్లో తెలంగాణ జిల్లాల మహిళా అధ్యక్షురాలులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి పీవీ నరసింహారావు చిత్రపటానికి పూల మాల వేశారు. అనంతరం తెలంగాణా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశానికి కర్ర సత్య ప్రసన్నారెడ్డి హాజరయ్యారు.

# ధ్వంసమైన రాష్ట్రాన్ని వికాసం వెట్కపు తీసుకెళ్తున్న రేవంత్ రెడ్డి

**- 9రోజుల్లో 9వెల కోట్ల రైతు భరోసా నిధుల విడుదల - పేదలకు సన్న బియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్రం**

**- రాష్టానికి సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్ళు - చెక్కుల పంపిణీ లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

సూర్య - కథలాపూర్

ధ్వంసమైన రాష్ట్రాన్ని వికాసం వెట్కపు తీసుకెళున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్లో ఎర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అర్హులైన 88 లబ్ధిదారులకు, సిఎంఆర్ఎఫ్ రూ 14 లక్షల 23 వేల విలున గల చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన గత కెసిఆర్ ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పెట్టిన ఒక్క పథకాన్ని రద్దు చేయ కుండా కొనసాగిస్తూ కొత్త పథకాలను అమలు చేస్తుందని చెప్పారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ: 500 సిలెండర్,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు,రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ: 10 లక్షల పెంపు, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం లాంటి ఎన్నో పథకాలను అమలు చేస్తుందని చెప్పారు. సొంత ఇల్లు అనేది పేదల చిరాకాల కోరికని ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ను బడుగు బలహీనవర్గాలకు చెందిన మంజూరు చేసి నిర్మాణ పనులను చేప ట్టిందని తెలిపారు. ఆడపిల్ల పెళ్ళి చేయడం



తల్లిదండ్రులకు భారాన్ని తగ్గించడానికి ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయంను అందించి వారికి అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. విధి వంచనలో ఆసుపత్రుల పాలై ఆర్థిక భారంతో నలిగిపోయే వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి, ఎల్ వో సి చెక్కులను రాజీ పడకుండా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి పేద వాడి సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు

**- మహిళా సంఘ భవనాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్**

మండలంలోని సిరికొండ గ్రామంలో అసంతృప్తిగా ఉన్న మహిళ సంఘ భవనాన్ని పరిశీలించి అవసరమైన నిధులను మంజూరు చేస్తానని హామి ఇచ్చారు.

**- అప్పు భీమా పథకం చెక్కు పంపిణీ**

అప్పు భీమా పథకం కింద వివిధ కారణాలతో మృతి చెందిన పది మంది మహిళా సంఘ సభ్యులకు రూ:7,33,821 వేల చెక్కులను లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పూంద్ర నారయణ రెడ్డి,తహసీల్దారు వినోద్ కుమార్, ఎంపిడివో శంకర్, ఐకెపిఎపిఎం నరహరి, మండల పార్టీ అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, పిసిసి కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెదలు సత్య నారాయణ, వెలిచాల సత్య నారాయణ, బి సి సెల్ మండల అధ్యక్షుడు అల్లకొండ లింగం గౌడ్, జవ్వాజీ చౌదరి,రవి, ఆది రెడ్డి, అంబటి రాధ కృష్ణ, ఎ ఎం సి డైరెక్టర్లు పంబాల శంకర్, చీటి జగన్ రావు, మండలో జి నరేష్ చారి,అల్లకొండ విజయ్, కారపు గంగాధర్,హఫీజ్,లకవాత్ రమేశ్, వెగ్యారపు శ్రీహరి, పులి హరి ప్రసాద్, గోపి, డి ధనంజయ రెడ్డి, ఉరుమాళ్ల చారి,వర్ది నేని లింగా రావు, న్యావనంది శేఖర్, పిడుగు తిరుపతి రెడ్డి, ఎంజి రెడ్డి,గడ్డం చిన్నారెడ్డి,గడ్డం స్వామి రెడ్డి, కట్ట శంకర్,బైరా మల్లేశం, కూన శ్రీనివాస్, బజాజ్ మహేష్, పంజాల సత్యనారాయణ, తుక్కన్న తదితరులు ఉన్నారు.



## ప్రతి కేసులోనూ నిందితులకు శిక్ష పడేలా కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ కృషి చేయాలి

**- జిల్లా ఎస్పి అశోక్ కుమార్**

సూర్య జగిత్యాల

కోర్టు కేసులలో శిక్షల శాతాన్ని పెంచడం, తప్పు చేసిన నిందితులకు శిక్ష పడేలా చేయడం ద్వారా ప్రజలకు పోలీస్ శాఖపై మరింత గౌరవం, నమ్మకం పెరుగుతుందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ కోర్టు కేసుల్లో నిందుతులకు శిక్షలు పడినప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, ఇందుకు అనుగుణంగా కేసులు పెండింగులో లేకుండా చూసుకోవాలని అన్నారు.కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైనదని, ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటి నుండి



కేసు పూర్తయ్యేంతవరకు నిందితుల నేరాలను నిరూపించేందుకు అవసరమైన రుజువులు, పత్రాలు, సాక్షుల వాగ్మూలంను కోర్టుకు సమర్పించడంలో కోర్టు పోలీసు అధికారులు వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని సూచించారు. సాక్షులను, బాధితులను సమయానికి కోర్టులో హాజరు పరిచేలా చూసుకోవాలని, బాధితులకు, సాక్షులకు కేసుకు సంబంధించిన విషయాలలో అవగాహన కల్పించాలని అన్నారు. కోర్టు సమాచారం ప్రాసిక్యూషన్ కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు తెలియజేయాలని, కేసు ట్రయల్స్ సమయములో PPల యొక్క సలహాలు సూచనలు స్వీకరించాలని సూచించారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసుల పరిష్కారానికి సంబంధించి పలువురు కోర్టు కానిస్టేబుళ్లను అడిగి కేసుల పురోగతిపై సూచనలు చేశారు. కోర్టుల్లో పెండింగ్లో ఉన్న కేసులు, వారెంట్స్, సమన్స్ తదితర అంశాలను సమీక్షించారు. ఈ సమావేశంలో డిసిఆర్బి, ఎస్బి, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, రఫీక్ ఖాన్,CMS ఎస్.ఐ శ్రీకాంత్, జిల్లాలోని పోలీస్ స్టేషన్ల కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

## సమాజ సేవ చేసేందుకు లయన్స్ క్లబ్ చక్కని వేదిక

**- లయన్స్ క్లబ్ మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ రాజారెడ్డి**

సూర్య, రాయికల్



సమాజ సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక అని లయన్స్ క్లబ్ మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ హనుమండ్ల రాజారెడ్డి అన్నారు.రాయికల్ లయన్స్ క్లబ్ 13వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమం రాయికల్ పట్టణంలోని వి ఎస్ గార్డెన్ లో నిర్వహించారు. 2024-25 సంవత్సరంలో చేపట్టిన 83 సేవా కార్య క్రమాల జాబితాను అధ్యక్షులు మచ్చ శేఖర్ సమావేశంలో వివరించి రాను న్న నూతన కార్యవర్గానికి సహకరిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ హనుమండ్ల రాజారెడ్డి,రీజియన్ చైర్ పర్సన్ గుంటుక సురేష్ హాజరై 2025-26 సంవత్సర నూతన అధ్యక్షులుగా కొత్తపెల్లి రంజిత్, ప్రధాన కార్యదర్శి బొడ గం అంజిరెడ్డి,కోశాధికారి బెక్కం తిరుపతి, ఉపాధ్యక్షులు వాసం స్వామి,ఎర్ర సుమన్,జి ఎస్టి కోఆర్డినేటర్ బొమ్మకంటి నవీన్,జి ఏంటి కోఆర్డినేటర్ వాసం ప్రసాద్,జి ఎల్ టి పారిపెల్లి కోఆర్డినేటర్ శివప్రసాద్ లచే ప్రమాణస్వీకారం చేయించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడు తూ గత సంవత్సరం చేపట్టిన సేవా కార్యక్రమాలను అభినందించారు. సామాజిక సేవా కార్యక్ర మాలను కొనసాగించడంలో ముందు వరుసలో ఉన్న రాయికల్ లయన్స్ క్లబ్ ఆ స్థానాన్ని సుస్థిర పరుచుకోవాలని సూచించారు.శుద్ధ నీటి కేంద్రం, బాడీ ఫ్రీజర్ లాంటి శాశ్వత సేవలతో పాటు భవిష్యత్తులో నిరుపేద ప్రజలకు ఉపయోగపడే మరిన్ని శాశ్వత సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి వైద్య శిబిరాలు, మొక్కల పెంపకం యొక్క ప్రాముఖ్యత,పర్యావరణ పరిర క్షణ,విద్యార్థులకు విద్య పట్ల ప్రోత్సాహం, విద్య ఉపకరణాల కల్పన, ఆరో గ్యం,నిరుపేదలకు ప్రోత్సాహం లాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం నూతన అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్ మాట్లాడుతూ క్లబ్ సభ్యుల సహకారం తో రాయికల్ పట్టణంతోపాటు మండ లంలోని గ్రామీణ ప్రాంతాల్లో లయ న్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను చేపడతా మన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మచ్చ శేఖర్,మాజీ మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాం డ్లు, జోన్ చైర్పర్సన్ ప్రకాష్,ఎక్స్టెన్షన్ చైర్ పర్సన్ ఆడెపు మధు,ప్రోగ్రాం చైర్మన్ బత్తిని భూమయ్య,మాజీ జోన్ చైర్ప ర్సన్ మ్యాకల రమేష్,కాటిపెల్లి రాంరెడ్డి, కోశాధికారి కడకుంట్ల నరేష్, కోశాధికారి కట్ల నర్సయ్య,మాజీ అధ్యక్షులు గంప ఆనందం,దాసరి గంగాధర్,ఎద్దండి దివాకర్,కొమ్ముల ఆదిరెడ్డి,ఎం జె ఎఫ్ ఇందూరి గంగాధర్,క్లబ్ సభ్యులు కట్కం కళ్యాణ్, కొయ్యేడి మహిపాల్, ఆడెపు రాంప్రసాద్,నిమ్మల వెంకట్ రెడ్డి,ఎలిగేటి అనీల్, సుధావేణి మురళి గౌడ్,సామల్ల గోపాల్, కన పర్తి శ్రీనివాస్, మండల్ శ్రీనివాస్,జిల్లాల సూర్యం రెడ్డి, సాంబారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల వికాసానికి సామాజిక ఆర్థిక అభ్యున్నతికి భారత్ ప్రభుత్వం కృషి

సూర్య,రాయికల్



గిరిజన మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం పి.యం.ధర్తి ఆబా జన జాతీయ గ్రామ ఉత్కృష్ట జన భగీధరి అభియాన్ పథకం క్రింద జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జగన్నాత్ పూర్ గ్రామములో జిల్లా కలెక్టర్ జగిత్యాల ఆద్వర్యములో గిరిజనుల వికాసానికి సామాజిక ఆర్థిక అభ్యున్నతికి అమలు చేస్తున్న పథకం గూర్చి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు హాజరై, అట్టి శాఖల పై ప్రజలకు అవగాహనా కల్పించారు.ఈ సందర్భముగా ఎంపీడీవో చిరంజీవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జూన్ 15 నుండి జూలై 15 2025 వరకు బిర్సా ముందా జయంతి ఉత్సవాల సందర్భముగా మినిస్ట్రీ ఆఫ్ ట్రైబల్ అథారిటి (మోటా) ద్వారా ఈ కార్యక్రమము దేశ వ్యాప్తముగా నిర్వహించడం జరుగుతుందని,ఈ స్కీము కు కేటాయించిన నిధులు రోడ్లు,నీటి సౌకర్యం,ఇండ్లు ఆధార్, ఆబా కార్డ్, బ్యాంకు ఖాతాలు అంగన్వాడి కేంద్రాలు మొదలైన సౌకర్యాలు కల్పిస్తూ,సమస్యలు లేని గ్రామాలుగా తీర్చి దిద్దడమే ఈ స్కీము యొక్క ముఖ్య ఉద్దేశ్యము అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదార్ కార్డు, కులము సర్టిఫికేట్, జన ధన్ బ్యాంకు అకౌంట్ మొదలగునవి అర్హులైన వారికి రిజిష్టర్ చేయించడము జరిగింది.మెడికల్ డిపార్టుమెంటు ద్వారా మెడికల్ క్యాంపు నిర్వహించడము జరిగినది.ఇట్టి అవగాహన సదస్సుకు జిల్లా వైద్యాధికారి ప్రమోద్, తహసిల్దార్ నాగార్జున, ఆర్డబ్ల్యూఎస్ డీఈ రామారావు,ఏ.ఈ తరుణ్, వైద్యాధికారి సతిష్, ఏపీవో దివ్య,ఏ.ఈ.లు ప్రసాద్, అరణ్, ఫారెస్ట్ ఆఫీసర్ భూమేష్, సిడిపిఓ మమత, మండల విద్యాధికారి రాఘవులు, అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ దివాకర్ రావు,ఇతర జిల్లా స్థాయి అధికారులు,మండల స్థాయి అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షల కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య అధికారి

సూర్య, రాయికల్



ప్రధాన మంత్రి జన్ దర్తి ఆదివాసి న్యాయ మహా అభియాన్ సందర్భంగా నిర్వహించిన హెల్త్ క్యాంపు లో సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కందుకూరి ప్రమోద్ కుమార్,ఉప వైద్యాధికారి నీలారపు శ్రీనివాస్,జిల్లా ఇమ్యూనైజేషన్ ప్రోగ్రాం అధికారి డా.ఆకుల శ్రీనివాస్ సందర్శించారు.ఈ కార్యక్రమంలో ఒడ్డెలింగాపూర్ వైద్యాధికారి డాక్టర్ కస్తూరి సతీష్ కుమార్, డా.రేవతి, వినోద్, ఎంఎల్ హెచ్ పి. జాన్సి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు మేలు

**- ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

సూర్య- సుల్తానాబాద్



కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట ప్రజలకు మేలు జరుగుతొందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం పట్టణ కేంద్రం లోని ఎస్వీఆర్ గార్డెన్స్ లో సుల్తానాబాద్ మండలంలోని 605 నూతన రేషన్ కార్డులు, రూ లు 33,03,828 /- రూపాయల కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, 105 మందికి రూ.లు 41,37,000/- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే విజయ రమణారావు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోని వచ్చాక కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన అనే కార్యక్రమంతో పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు . కొత్త రేషన్ కార్డులకు త్వరలోనే సన్న బియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బషీర్, ఎంపీడీఓ దివ్యదర్శన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినిపాల ప్రకాష్ రావు, సింగల్ విండో చెర్మన్, శ్రీగిరి శ్రీనివాస్, సైరి మహేందర్, బిరుదు కృష్ణ, పన్నాల రాములు, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్లతో పాటు పలువురు కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలు గ్రామాల, మహిళలు పాల్గొన్నారు.

# పదేళ్లలో జరగని అభివృద్ధి ఏడాదిన్నరలో చేసి చూపించాం

**- రూ.1.24 కోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు,**

**- ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, నూతన రేషన్ కార్డులు అందించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**సూర్య జూలపల్లి**



బిఆర్ఎస్ హయాంలో పది సంవత్సరాలలో జరగని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఏడాదిన్నర కాలంలోనే చేసి చూపించిందని పెద్దపల్లి ఎమ్మెల్యే, చింతకుంట విజయ రమణా రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే రూ. 1.24 కోట్ల నిధులతో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీలు,పాఠశాల కంపౌండ్ వాల్,కుల సంఘాల భవనాలు,పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో మండలంలో ఒక్క ఇల్లు కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేదని మండిపడ్డారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఆయన లబ్ధిదారులతో ముచ్చటించి ప్రజా ప్రభుత్వం వచ్చాకే ఐదు లక్షల నిధులు ఉచితంగా ఇచ్చి పేదల సొంతింటి కలను నిజం చేస్తున్నామని,గత పాలకులు రాష్ట్రాన్ని రాబందుల్లా దోచుకున్నారని పేదలకు న్యాయం చేయలేదని సూచించారు. ప్రజా ప్రభుత్వ హయాంలోనే మండలంలోని అన్ని గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణం పూర్తి చేయిస్తానని, ప్రతి నిరుపేదకు ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని గోల్డెన్ ఫంక్షన్ హాలులో మండలంలోని పలు గ్రామాలకు సంబంధించిన 227 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, 11కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు,43 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి రూ. 17,16,600 చెక్కులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు అందించారు. కాంగ్రెస్ సర్కార్ రైతన్నలకు వెన్నంటే ఉందని రైతు భరోసా ద్వారా రైతన్నల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేయడం జరిగిందని,గత ప్రభుత్వంలో మండలంలోని రైతులు పండించిన పంటలో తరుగు పెట్టి రైతుల నడ్డి విరిచిందని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత నేను శాసనసభ్యుడిగా ఎన్నికైన నుండి నియోజకవర్గంలో ఎలాంటి తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి రైతన్నల మోహంలో చిరునవ్వు చూశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ , స్వర్ణ,ఎంపీడీఓ పద్మజ,ఎంపీవో అనిల్ రెడ్డి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ భవానీ ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్,విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మ పోచాలు, మాజీ జెడ్పిటిసి సభ్యులు బొద్దుల లక్ష్మణ్,మాజీ సర్పంచులు దారబోయిన నరసింహం,పొలవేని వీరయ్య, మాజీ ఎంపీటీసీ దండే వెంకటేశ్వర్లు,లోక జలపతి రెడ్డి, గొట్టేముక్కల రవీందర్ రెడ్డి,పొట్యాల శంకర్,సిరికొండ కొమురయ్య,బండి స్వామి,మానుమండ్ల శ్రీనివాస్,తొంటి మధుకర్,ఈర్ల స్వామి,గాగిరెడ్డి దేవేందర్ రెడ్డి,దుగ్యాల శ్యామ్ రావు,పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.





## మనుగడ కోసం రసమయి తాపత్రయం

**- ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో అవకతవకలు ఉంటే నిరూపించాలి**

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సురేష్ గండికోట**

**సూర్య కరీంనగర్**



రానున్న స్థానిక ఎన్నికల్లో ఉనికి కాపాడుకునేందుకు మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కాంగ్రెస్ పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి సురేష్ గండికోట తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో ఎంతమందికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చారో తెలుపాలని పేర్కొన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ పాలనలోనే న్యాయం జరుగుతోందని, ప్రతి ఊరిలో ఇందిరమ్మ ఇల్లు లేని వాడలేదని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో రసమయి ఆరోపణలు నిజమైతే నిరూపించాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ జరిగిందని, ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి మాట్లాడాలని సూచించారు. తమరి పాలనలో జరిగిన విధంగా తమ పాలనలో కూడా కమిషన్ల పర్వం నడుస్తుందని అపోహలో రసమయి ఉండడం విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు సేవ చేయాల్సిన సమయంలో సొంత లాభం కోసం పనిచేసిన రసమయికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని, అయినప్పటికీ మారకుండా ఇలాంటి అసత్య ఆరోపణలు చేయడం తన స్థాయికి సరికాదని పేర్కొన్నారు. రైతులను బెదిరించి భూములు లాక్కున్న చరిత్ర రసమైకే దక్కుతుందని, సొంత డబ్బులతో రైతులకు నీటి సౌకర్యం కల్పించిన చరిత్ర ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సొంతమని చెప్పారు. రానున్న రోజుల్లో రసమయి బాలకిషన్ చేసిన అక్రమాల చిట్ట బయటకు రానుందని వివరించారు.

## 42 శాతం రిజర్వేషన్లు అమలు తరువాతే ఎన్నికలు నిర్వహించాలి

**సూర్య కరీంనగర్**



42 శాతం రిజర్వేషన్లు అమలు తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం కరీంనగర్ లోని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వకుండానే స్థానిక సంస్థల ఎన్నికల పై తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం తగదని అన్నారు.బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు వెళితే చేతులు కాల్చుకోవడం తప్పదని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ తెలంగాణ అసెంబ్లీలో తీర్మానించి బిల్లు రాష్ట్రపతి దగ్గరకు రెండు నెలలు గడిచిన స్పష్టత రాలేదని దీని కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని రాష్ట్ర ప్రభుత్వాని కోరారు. అఖిల పక్షంతో ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలవాలని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చాయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే బీసీల నుండి ప్రతిఘటన ఏదుకోవలసి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ చారి, బోని ప్రశాంత్, నాగుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎం స్థాయికి ఎదిగిన తెలంగాణ బిడ్డ స్వర్గీయ పీవీ

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య చొప్పదండి**

మాజీ ప్రధాని స్వర్గీయ పి వి నరసింహారావు జయంతి వేడుకలు మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో చొప్పదండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్



మేడిపల్లి సత్యం ముఖ్య అతిథి గా హాజరై కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పీవీ చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఆగ్రో ఇండస్ట్రీస్ మిల్లుల తనిఖీ

**సూర్య కొడిమ్యాల**



శనివారం రోజు అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత ఆధ్వర్యంలో కొడిమ్యాల మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో గల శ్రీ హరి హర ఆగ్రో ఇండస్ట్రీస్ మరియు శ్రీ అమృ త ఆగ్రో ఇండస్ట్రీస్ మిల్లులు తనిఖీ చేయడం జరిగింది ఇట్టి మిల్లులు రవి సీజన్ 23-24కి సంబంధించి ప్రభుత్వానికి చెల్లించవలసిన సిఎంఆర్ గడువు తేదీ లోపల చెల్లించుటకు ఆదేశించినైనది ఇట్టి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంట శ్రీయుత డిఎం సివిల్ సప్లై జితేంద్ర ప్రసాద్ డిటిసిఎస్ మల్యాల కట్ట విష్ణు, స్వామి ఫుడ్ ఇన్స్పెక్టర్ గిర్ధవర్ కొడిమ్యాల కరుణాకర్ పాల్గొన్నారు

## దేవాలయానికి న్యాయవాది విరాళం

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని కొత్తపేట గ్రామంలోని పోచమ్మ దేవాలయ పున నిర్మాణంలో తన వంతు సహాయ సహకారాలు అందజేయాలని తలంచి గ్రామానికి చెందిన న్యాయవాది రామడుగు రాజేశం శనివారం 6 వేల రూపాయలు విరాళంగా పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

## జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించనున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా

**సూర్య కోరుట్ల టౌన్**



నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ విచ్చేస్తున్నారు. ఈయొక్క సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా రైతులను, కార్యకర్తలను మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పెండెం గణేష్ కోరడం జరిగింది.

## పది ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**సూర్య వీణవంక**

వీణవంక మండలం కోర్కల్ మానేరు వాగు నుండి అదే గ్రామానికి చెందిన పది ట్రాక్టర్లలో ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను రవాణా చేస్తుండగా రెవెన్యూ ఆధ్వర్యములో కొనసాగుతున్న చెక్ పోస్ట్ మొబైల్ టీం శనివారం మండలంలోని రెడ్డిపల్లి గ్రామ శివారులో పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్ అప్పగించారు. దీనిపై ఎస్ఐ తోట తిరుపతి వివరణ కోరగా స్పందించలేదు. అదే విధంగామైనింగ్ రాయల్టీ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు ను వివరణ కోరగా నాకు తెలియదని రెవెన్యూకే తెలుసునని తెలిపారు.

## దుర్గాభవానీ అమ్మవారికి క్యాప్సికమ్ మాలల అలంకరణ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గా భవానీ ఆలయంలో జరుగుతున్న ఆషాడమాసం శాకంబరీ ఉత్సవాలలో భాగంగా రెండవరోజు శనివారం శ్రీదుర్గాభవానీ అమ్మవారిని పుదీనా మాలలతో అలంకరించారు. అమ్మవారికి ఆలయ పూజరులు విశేష హారతులు, ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఓడిబియ్యం, చీరెసారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి సభ్యులతోపాటు భక్తులు పాల్గొన్నారు.

# అర్హులైన వారుచాలా మంది వున్నారు.

## - బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి.

**సూర్య,ఇల్లంతకుంట**

మండలం లో ఇళ్ళు లేని అర్హులైన వారు చాలా మంది వుండి వున్నారని, ప్రజలకు ముఖ్య మైన నిజం తెలియాలనే కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరితం అని బి ఆర్ ఏస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుపేదలు చాలామంది ఉన్నారని అందరికీ ఇల్లు కేటాయించాలి, ఇందిరమ్మ ఇండ్లు పూర్తి స్థాయి నిరుపేదలకు అందడం లేదని, నిరుపేదలను వదిలి ఇళ్లు,బిల్డింగ్ లు, వ్యవసాయ స్థలాలు ,ఉద్యోగాలు ఉన్న వారికి కూడా చాలా మందికి అందించారని తెలిపారు. నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్ ధర్నా చేపడితే అసలు విషయం బయట పడితే ఇబ్బంది అవుతుందనే, ధర్నా చేపట్టే ప్రాంతానికి కొంతమంది నాయకులు అల్లరి మూకలను వెనుకేసుకొని వారి వ్యవహారం బయటకు రాకుండా అక్కడ బి ఆర్ ఏస్ పార్టీ ధర్నా చేయకుండా చేయాలని చూసిన విషయాన్ని ప్రజలు గ్రహించరున్నారు.బి ఆర్ ఏస్ పార్టీ ఆధ్వర్యంలో రసమయి బాలకిషన్ చేపట్టిన



ధర్నా విజయవంతం కావడంతో కంగుతిన్న కాంగ్రెసు పార్టీ నాయకులు మళ్ళీ గ్రామాలలో ఉన్న కొంతమంది అసలు లబ్ది దారులను రెచ్చ గొట్టి మండలకేంద్రాలకు తీసుకు వచ్చి మాట్లాడించారన్నారు. ఇందిరమ్మ కమిటీలు స్వంత లాభాల కోసం చేసిన మోసం గురించి, అవినీతి గురించి, మాట్లాడితే దానికి సమాధానం చెప్పకుండా, లబ్ధిదారులను తీసుకొచ్చి వారితో మాట్లాడించి ఏదో చేయాలనుకున్నారు. నిరుపేదలు 40 మంది ఉన్నారంటే మిగతా వారు అందరూ నిరుపేదలు కాదన్నట్టేనా అని ప్రశ్నించారు. మండలం లో కేటాయించిన 800 ఇండ్లలో జరిగిన పొరపాటు గురించే మాట్లాడుతున్న గ్రామాల వారిగా ఇంకా మిగిలిన నిరుపేదలు చాలా మంది ఉన్నారు వారికి ఎందుకు ఇల్లు ఇవ్వడం లేదు అని అడుగుతున్నామన్నారు.బి ఆర్ ఏస్ పార్టీ నుండి వెళ్లిన నాయకులు మాట్లాడుతూ గతంలో ఇండ్లు ఇవ్వలేదనడం సరికాదన్నారు. పొత్తూరు, కందుకట్కూర్,ఓగులపూర్,ఇల్లంతకుంట, పెద్దలింగాపూర్ గ్రామాలలో డబల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేసి ఏ పార్టీ లతో సంబంధం లేకుండా అందజేసనట్లు తెలిపారు. ఎన్నికల్లో420 వాగ్దానాలు, 6గ్యారంటీలు నమ్మి ప్రజలు మోసపోయారన్నారు.బి ఆర్ ఏస్ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించతలపెడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు ఎండి సాదుల్,మాజీ ఎంపీటీసీ లు గొట్టిపర్తి పర్శరాములు,సావనపల్లి వనజ -అనిల్, పట్టణ అధ్యక్షులు కూనబోయిన రఘు, సీనియర్ నాయకులు రాగటి రమేష్, గుర్రం తిరుపతి రెడ్డి, బుర్ర దేవయ్య ,రాగటి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతిపిత కెసిఆర్ కాదు

## - గజ్జల కాంతం

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణ సెంటిమెంటును అడ్డుపెట్టుకొని అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ను ఈ సమాజం జాతిపిత అని ఎలా అంటుందని,అనేక దోపిడీ దౌర్జన్యాలకు పాల్పడిన కేసీఆర్ ను,వారి కుటుంబాన్ని ఉరితీసిన తప్పులేదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ గజ్జల కాంతం అన్నారు.సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గజ్జల కాంతం మాట్లాడుతూ



కేటీఆర్ సిరిసిల్లలో ఒక మాఫియాను తయారుచేసి 100 ఎకరాల స్థలాన్ని కబ్జా చేసాడని ఆరోపించారు.బడుగు బలహీన వర్గాలకు అప్పటి దేశ ప్రధాని ఇందిరమ్మ ఇచ్చిన స్థలాలను కేటీఆర్ అనుచరులు కబ్జా చేసి కోట్లు సంపాదించారని అన్నారు.తెలంగాణ సెంటిమెంటును అడ్డుపెట్టుకొ ని అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ను ఏవిధంగా జాతిపిత అంటారో సమాధానం చెప్పాలన్నారు. జాతిపిత అంటే ప్రొఫెసర్ జయశంకర్,కొండ లక్ష్మణ్ బాపూజీలు మాత్రమేనని అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు అకునూరు బాలరాజు,కత్తెర దేవదాస్, రాగుల రాములు,రాగుల జగన్,కంసాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువు, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## - మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష

**సూర్య మంథని**

విద్యార్థులు చదువు, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మున్సిపల్ పరిధి కూచిరాజ్ పల్లి గ్రామంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెసిడెన్షియల్ పాఠశాలలో డార్మెంటరీ రూమ్, కిచెన్, జూనియర్ కళాశాల నిర్మాణ పనులు పరిశీలించారు. రెసిడెన్షియల్ పాఠశాలలోని రైస్ స్టాక్, కూరగాయలను తనిఖీ చేసిన కలెక్టర్ నీట్ గా మేయింటేన్ చేస్తున్న సిబ్బందిని అభినందించారు. విద్యార్థులతో కలెక్టర్ ఇంటారాక్ట్ అయ్యారు. విద్య బోధన ఎలా జరుగుతుంది, హాస్టల్ లో భోజనం నాణ్యత, వసతులు ఉన్నాయా,పారిశుధ్యం ఎలా ఉంటుంది, వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను వినియోగించుకుంటూ బాగా చదువుకోవాలని, విద్య ద్వారా జీవితంలో మంచి మార్పులు సాధ్యం అవుతాయని, గొప్ప స్థాయికి చేరుకునేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు. విద్యార్థులు నాణ్యమైన ఆహారాన్ని తీసుకోవాలని, ప్రతిరోజు కొంత వ్యాయామం చేస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# బీడీ కార్మికులకు వేతనాలు అందించాలి

## - బిడి వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ముశం రమేష్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఠాగూర్ సౌదీకర్ బీడీ కంపెనీలో పనిచేస్తున్న కార్మికులకు వెంటనే జీతాలు అందజేయాలని బీడీ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు ముశం రమేష్ డిమాండ్ చేశారు. శనివారం బి వై నగర్ అమృత్ లాల్ శుక్ల కార్మిక భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ముశం రమేష్ మాట్లాడుతూ ఠాగూర్ సౌదే కర్ బిడి కంపెనీ యజమాన్యం కార్మికులకు నెల నెల వేతనాలు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నదని ఆరోపించారు. గత ఆరు మాసాల నుండి కార్మికులకు వేతనాలు ఇవ్వడం లేదని, దీంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈరోజు కూలి వస్తేనే పూట గడిచే కార్మికులకు ఆరు నెలల నుండి వేతనాలు ఇవ్వకపోవడం దుర్మార్గమైన చర్య అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలను బీడీ యజమాన్యం మానుకోవాలని వెంటనే కార్మికులకు రావలసిన ఆరు నెలల వేతనం మొత్తం అందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో హైదరాబాద్ లేబర్ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామని,కార్మికులతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీడీ కార్మిక సంఘం జిల్లా నాయకులు సూరం పద్మ, శ్రీరాముల రమేష్, చంద్ర, జిందం కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో దొంగ అరెస్ట్

## - టీవీ, వెండి వస్తువులు స్వాధీనం

**సూర్య మంథని**




పెద్దపల్లి జిల్లా మంథని లో జరిగిన దొంగతనం కేసులో దొంగను అరెస్ట్ చేసినట్లు శనివారం మంథని సీఐ బీ. రాజు గౌడ్ పేర్కొన్నారు. ఈ నెల మంథని పట్టణానికి చెందిన ఇల్లెందుల వెంకటేశ్వర్లు(48) పని నిమిత్తం ఇంటికి తాళం వేసి తన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ కు వెళ్ళారు. 24 తేదీన తిరిగి ఇంటికి వచ్చిన ఇంటి యజమాని ఇంటితాళాలు పగలగొట్టి ఉండి,ఇంట్లో ఉన్న టీవీ, ల్యాప్ టాప్, ట్యాబ్, వెండి వస్తువులు మరియు 20 వేల రూపాయలు గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లినారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదే క్రమంలో మంథని పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసిన పోలీసులు కేసు పరిశోధనలో భాగంగా సీసీ కెమెరాల ద్వారా కేసును చేధించారు. శనివారం మంథని పట్టణానికి చెందిన తిరునహరి రాజ నర్సింహస్వామి అలియాస్ రాజు (41)ను అరెస్టు చేసి టీవీ, వెండి వస్తువులను స్వాధీన పరచుకొని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంలో కేసును చేదించిన మంథని ఎస్ఐ దేగ రమేష్ ను, రామగిరి ఏఎస్ఐ స్వామి, కానిస్టేబుళ్లు దుబాసి రమేష్,రాజ్ కుమార్, శివ, అశోక్ లను సిఐ బి.రాజు అభినందించారు.

# పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కు ఉత్కృష్ట సేవా పతకం



**సూర్య-గోదావరిఖని:**

భారత ప్రభుత్వం అసాధారణమైన సేవలకు గుర్తింపుగా అందజేసేటువంటి ఉత్కృష్ట సేవా పతకానికి రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఎంపికయ్యారు. 2009 ఐపిఎస్ బ్యాచ్ కి చెందిన ఆయన వివిధ హోదాలలో సుదీర్ఘకాలం వృత్తిపరమైన నైపుణ్యంతో విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు పూర్తిస్థాయిలో పోలీసు సేవలు అందిస్తున్నారు. ఉత్కృష్ట సేవా పతకానికి ఎంపికైన రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా కు కమిషనరేట్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# పదవ తరగతి పరీక్షలలో నూటికి నూరుపాళ్ళు ఫలితం సాధించినందుకు సన్మానం..

**సూర్య బోయిన్పల్లి**



మండలంలోని మల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గత విద్యా సంవత్సరం లో జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నూటికి నూరుపాళ్ళు ఫలితం సాధించినందు వల్ల చంద్ర ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులుకే. రామారావు ని ఉపాధ్యాయులను జ్ఞాపకతో మెడల్స్ తో ఘనం గా సన్మానించారు. అదేవిధంగా పాఠశాలను అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కూడా జ్ఞాపిక తో మెడల్స్ తో సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చంద్ర ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ చెన్న మాధవుని రామరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అత్యంత నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్య బోధన చేయడం వల్లనే నూటికి నూరుపాళ్ళు ఫలితం సాధించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి భావి జీవితం ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామరాజు సతీమణి లక్ష్మి, విశ్రాంత ఉపాధ్యాయుడు డి శ్రీహరి, పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కే రామారావు, ఉపాధ్యాయులు జి. శ్రీనివాస్,వి.చంద్రం,ఏంఎం శ్రీనివాస్, ఆర్. జీవన్ సాయి,వి. గంగ, జె.విజయ విద్యాభిమని ద్వితీయ చంద్ విద్యాభిమానులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ 2025 సిటిజన్ ఫీడ్ బ్యాక్ పై సమావేశం

**సూర్య బోయినపల్లి..**



బోయినపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షన్ 2025 సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఇవ్వడం గురించి. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు నివారణ చర్యలు తీసుకొనుట సమావేశం నిర్వహించిన ప్రత్యేక అధికారి ఎంపిడిఓ భీమా జయశీల. ప్రజాప్రతినిధులు, గ్రామంలోని వ్యాపార దుకాణదారులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు,గ్రామస్థాయిఅధికారులు, కార్యదర్శి అనిల్ పాల్గొన్నారు.

# నేటి యువత భవిష్యత్...! వారి చేతుల్లోనే...!!

**- నిరంతరం నేర్చుకోవడం, నైపుణ్యాలను పెంపొందించుకోవడం.**

**- స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవడం, వాటిని సాధించడానికి కృషి చేయడం.**

**- సామాజిక బాధ్యత, సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం.**

**సూర్య కొడిమ్యాల**

నేటి యువత రేపటి బావి భారత పౌరులు అన్నారు పెద్దలు. నేటి యువత సమాజంలోని మంచి, చెడు తెలుసుకొని క్రమశిక్షణతో మెదిలినప్పుడే తమ యొక్క ఉన్నత లక్ష్యాన్ని చేరుకునే అవకాశం లభిస్తుందని చెప్పవచ్చు.కానీ నేటి సమాజంలో సాంకేతిక విప్లవం వలన సెల్ ఫోన్ ప్రతి ఒకరికి ముఖ్యగా యువతకు అందుబాటులోకి రావడం వలన వారిలో ఆలోచన విధానం మారిపోయి అనేకనార్థాలకు, కష్టాలకు దారితీసి తమ జీవిత లక్ష్యాన్ని చేరుకోలేక చెడు అలవాట్లకు లోనవుతున్నారు. యువత ఎక్కువ గా సెల్ ఫోన్ కు దగ్గర కావడం వలన వివిధ రకాల చెడు అలవాట్ల బారిన పడుతున్నారు. సెల్ ఫోన్ తో ఎక్కువగా ఆన్లైన్ గేమ్లు ఆడడం, పలు బెట్టింగ్ యాప్ ద్వారా ఈజీ మనీ సంపాదించాలనే



ఆలోచన చేయడం, సోషల్ మీడియాలో ఇన్స్టాగ్రామ్, రీల్స్ చేయడం చూడడం వంటి అలవాట్లతో తమ విలువైన సమయాన్ని కోల్పోతూ చదువుపై, చేసే పనిపై అనాసక్తిని చూపుతున్నారు.దీంతో యువత డ్రగ్స్,గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు, సిగరెట్లకు అలవాటు పడి అనారోగ్యానికి గురవుతూ ఆర్థికంగా చితికి పోతున్నారు. కొందరు యువత జీవితం పై విరక్తి చెందు క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడడం వలన తల్లిదండ్రులు పడే బాధలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి. నేటి సమాజంలోని యువత ప్రవర్తనను చూసి తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు ముఖ్యంగా మేధావులు సైతం ఆందోళన చెందుతున్నారు.

**- యువత ఉన్నతమైన లక్ష్యం ఎంచుకోవాలి**

నేటి యువత ఎలాంటి లక్ష్యం లేకుండా చదువుకోవడం సమయం వృధా చేసుకోవడం గమనించవచ్చు. కావున ప్రతి ఒక్కరూ ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యసాధన కోసం నిరంతరం ఆలోచన చేయాలి. తమకు అందుబాటులో ఉన్న టెక్నాలజీ సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాన్ని సాధించుకోని తల్లిదండ్రుల ఆశయాన్ని నెరవేర్చవలసిన అవసరం ఉంది.

### తల్లిదండ్రులు యువతతో తరచుగా మాట్లాడుతూ ఉండాలి



నేటి యువతను వారి తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పరివేక్షిస్తూ ఉండాలి. వారు ఎక్కువ సమయాన్ని ఏ విధంగా గడుపుతున్నారు, ఎలాంటి స్నేహితులతోటి తిరుగుతున్నారో తల్లిదండ్రులు గమనిస్తూ సమయాన్ని వృధా చేసే పనులు పట్ల, చెడు స్నేహితుల పట్ల ఎప్పటికప్పుడు మృదుగా హెచ్చరిస్తూ ఉండాలి. తల్లిదండ్రులు తమ పిల్లలు అవసరం మేరకు మాత్రమే ప్యాకెట్ మనీ ఇవ్వాలి. వారి పిల్లల చదువుపై, కెరియర్ పై ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ, ప్రోత్సాహిస్తూ ఉండాలి.అంతేగాక తల్లిదండ్రులు పిల్లలకు వారి యొక్క కుటుంబ నేపథ్యం గురించి, కుటుంబ సభ్యుల పట్ల మర్యాద గౌరవం గురించి, తమ బంధువులలో ఉన్నత స్థానం లో ఉన్న వ్యక్తుల గురించి తెలిజేయాలి.

**- డా. పి. తిరుపతి, స్టూడెంట్ కౌన్సిలర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల,కొడిమ్యాల**



ఈ రోజుల్లో యువత మాదకద్రవ్యలకు బానిసవడం ఎక్కువైందని సమాజంలో మాదకద్రవ్యల నిర్మూలనకు యువత కృషి చేయాలన్నారు.తల్లిదండ్రులు వారి పిల్లలకు అడిగినంత డబ్బులు ఇవ్వడం వారికి ఇష్టమైన మోటార్ సైకిల్ కొనివ్వడం విలువైన ఫోన్ లు,బ్రాండెడ్ బట్టలు కొనివ్వడం ఇలా చేయడం వల్ల వారి లక్ష్యాలను చేరుకునే క్రమంలో పెడదోవ పడుతున్నారని ముఖ్యంగా గ్రామాల్లో తల్లిదండ్రులు సైతం వారికి ఎంత వరుకు ఏం కావలో అది మాత్రం సమాకూరిస్తే సరిపోతుంది అని మారం చేశారానో, గొప్పగా ఉంటుంది అనో ఆలోచిస్తే పిల్లల బంగారు భవిష్యత్తు పక్కదారి పట్టే ఆస్కారం ఉందని తెలిపారు

**- ఎస్ ఐ కొడిమ్యాల**



యువత వారిలో అనేక శక్తి సమర్థ్యలు కలిగి అనుకున్న లక్ష్యాలను సాధించే క్రమంలో మాదక ద్రవ్యల బానిసై వారి లక్ష్యాలను పెడదోవన పెడుతున్నారు,విద్యార్ధి దశలో కొంత నిబద్ధతతో మెదిలితే ఉన్నత స్థానాన్ని చేరుకోవచ్చని తద్వారా సమాజంలో గౌరవంగ జీవించవచ్చని ఈ రోజుల్లో యువత చెడు వ్యసనాల భారిన పడి వార్తల్లో నిలిచినపుడు చాలా బాధగా ఉంటుంది అని వారిని సరైన మార్గం లో గనక వెళ్ళేటట్లు చేయగలిగితే అద్భుత విజయాలు సాధిస్తారని యువత కాలి సమయాల్లో వారికి ఇష్టమైన ఆటలు, చెస్, కబడ్డీ, కోకో, అలాగే వ్యాయామం పై ద్రుష్టి పెడితే శరీర దారుడ్యాంగ మలుచుకోవచ్చని తద్వారా ఆటల్లో విజయం సాధించవచ్చని.కేంద్ర రాష్ట్ర ఉద్యోగాల్లో ఆటల సంబంధించిన కోటలో కొంత వెసులుబాటు ఉంటుంది అని పిల్లలను వారి తల్లిదండ్రులు కొంత సమయం కేటాయించాలని వారు ఏ రంగంలో ఉత్సాహంగ ఉన్నారో గమనించి వారిని ఆ రంగం వైపు వెళ్లేలా చూడాలని తెలిపారు.

**- అనంతుల రవీందర్, ఎస్.ఏ ఫిజికల్ ఎడ్యుకేషన్**



యువత భవిష్యత్తును మెరుగుపరచడానికి, విద్య, నైపుణ్యాల అభివృద్ధి, ఆర్థిక అక్షరాస్యత, సామాజిక చైతన్యం మరియు నాయకత్వ నైపుణ్యాలపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యం. విద్య అనేది యువతకు జ్ఞానాన్ని మరియు నైపుణ్యాలను అందిస్తుంది, ఇది వారి భవిష్యత్తు అవకాశాలను మెరుగుపరుస్తుంది. నైపుణ్యాల అభివృద్ధి ద్వారా, యువత ప్రస్తుత మరియు భవిష్యత్తులో ఉద్యోగాల కోసం సిద్ధం కావడానికి సహాయపడుతుంది. ఆర్థిక అక్షరాస్యత యువతకు డబ్బును ఖర్చుచేయడం, పొదుపు చేయడం మరియు పెట్టుబడి పెట్టడం నేర్పుతుంది. సామాజిక చైతన్యం ద్వారా, యువత సమాజంలో మార్పు కోసం కృషి చేయవచ్చు మరియు నాయకత్వ నైపుణ్యాలు వారిని సమర్థవంతమైన నాయకులుగా మరియు సమస్యలను పరిష్కరించేవారిగా మారుస్తాయి.

**- గడ్డం జీవన్ రెడ్డి, ఏ ఎం సీ వైస్ చెర్మన్**

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి - సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన శంఖుస్థాపన**

**సూర్య కరీంనగర్**

బైపాస్ రోడ్డులోని స్పోర్ట్స్ స్కూల్ వద్ద దాదాపు ఇరవై సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వంలో జర్నలిస్టులకు దాదాపు అయిదు ఎకరాలలో ఇండ్ల స్థలాలు మంజూరు చేశామని మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.పదిలక్షలు సుడా నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని మల్కాపూర్ శివారులో జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని కూడా అభివృద్ధి చేస్తామని అక్కడ సమస్యలేమైనా ఉంటే సంభందిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు.





## కుటిల రాజకీయాలకు తెరలేపిన బిజెపి

**- మతం బూచి చూపి లబ్ధి పొందాలని బిజెపి కుట్ర పన్నుతోందని**

**- పునర్విభజన ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ ఎక్కడా జోక్యం చేసుకోలేదు**

**- మొన్నటి వరకు బండి సంజయ్ ఒక్కరూపాయి తేలేదన్న నోరే ఇప్పుడు అభివృద్ధి ప్రదాత అంటోంది**

**- బిజెపి నాయకుల వ్యాఖ్యలు దయ్యాలు వేదాలు వల్లిచ్చినట్టున్నాయి**

**- సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్**

మతం పేరుతో కులం పేరుతో లబ్ది పొందాలని కుటిల రాజకీయాలు చేయడం బిజెపి కి వెన్నతో పెట్టిన విద్య అని నిన్నటి వరకు కరీంనగర్ అభివృద్ధికి బండి సంజయ్ ఒక్క రూపాయి తేలేదన్న వ్యక్తి ఈ రోజు బండి సంజయ్ అభివృద్ధి ప్రదాత అని మాట్లాడడం చూస్తే ఊసరవెల్లులు సుగ్గుపడుతున్నాయని సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వార్డుల పునర్విభజన ప్రక్రియలో ఎక్కడా కూడా కాంగ్రెస్ పార్టీ జోక్యం చేసుకోలేదని పచ్చ కామెర్ల వ్యాధి ఉన్నోళ్లకు లోకమంతా పచ్చగ కనిపించినట్టు గతంలో వీరి హాయంలో జరిగినట్టే ఇప్పుడు జరిగినట్టు భ్రమ పడుతున్నారని నరేందర్ రెడ్డి విమర్శించారు.అధికారులు అందరి వినతులను పరిగణనలోకి తీసుకుని ప్రక్రియ పారదర్శకం గా చేసింద్రు అని నరేందర్ రెడ్డి అన్నారు.అనవసర ఆరోపణలు చేసి లబ్ది పొందాలని చూస్తే ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. ఊసరవెల్లుల మాటలు ప్రజలు నమ్ముతారనుకుంటే ఆది పొరపాటని ఎన్నికలొస్తున్నాయంటే చాలు బిజెపి కుటిల రాజకీయాలకు తెర లేపుతుందని నరేందర్ రెడ్డి విమర్శించారు.ఈ విలేకరుల సమావేశంలో శ్రవణ్ నాయక్,జిడి రమేష్,దన్నా సింగ్,దండి రవీందర్, ఆస్థాపురం రమేష్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,బషీర్,భారీ, సాయిరాం,రాజ్ కుమార్,షభాన,అంజయ్య తదితరులుపాల్గొన్నారు.

## వెనుకకు పోతున్న వర్ష"కాలం"

**- ఆందోళనలో రైతాంగం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రైతులకు ఎక్కువ వర్షం పడ్డ తిప్పలే...తక్కువ వర్షం పడ్డ ఇబ్బందులే...అనుకున్న సమయంలో వర్షం పడకపోతే...పంట నష్టమే. రైతుకు అన్ని రకాలుగా కాలం సహకరిస్తేనే "చేతి" కి బుక్కెడు బువ్వ అందుతుంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమయి నెల రోజులైన సరిగ్గా వర్షాలు లేవు. దీంతో సాగుకు నీరు అందక, దుక్కి దున్నడం ఆలస్యమైంది. గత 20 రోజుల క్రితం రోహిణి లో నారు పోసి...నీరు అందక దుక్కి దున్నక వర్షాకాలం కోసం ఎదురు చూస్తున్నారు. వర్షాకాలంలో సకాలంలో వర్షాలు పడకపోవడంతో బోర్ లలో, బావులలో నీరు చేరలేదు. దీంతో ఖరీఫ్ వరి పంట వెనుక....కు పోయిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇక గ్రామాలలో గ్రామ దేవతలను కొలువడం, కప్పతల్లి ఆటలు ప్రారంభమయ్యాయి.

## ఓసీపీ-1 మేనేజర్, సంక్షేమాధికారి కి ఘన సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ లో నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన మేనేజర్ పాపయ్యను, సంక్షేమాధికారి సాయి-స్వరూప్ లను ఘనంగా శాలువాతో సన్మానించి పూల మొక్కను అందచేశారు. ఈ కార్యక్రమం టిబిజికెఎస్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగిలి సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ఆర్జీ-3, ఏపిఎ ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య, ఓసీపీ-1 నాయకులు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ సిహెచ్ శ్రీనివాస్, అల్లం తిరుపతి, బోయినపల్లి శ్రీకాంతరావు, టి ప్రవీణ్, కూతాటి వెంకటయ్య, పోలు దాసరి శ్రీకాంత్, జబ్బార్ పాషా, పెండ్లి జీవన్ రెడ్డి, కేశవరావు, పాశం శ్రీనివాస్ రెడ్డి, వేముల రవిశంకర్, ఊరడి రమేష్, దాసరి మల్లేష్, బొడ్డు వినయ్, గండి శ్రీనివాస్, వీరగోని సంతోష్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, చిప్ప సురేష్, కుమ్మరిగుంట వెంకటేష్, వివి గౌడ్, క్రాంతి యాదవ్, సుద్దాల తిరుపతి, గట్టు శ్రీనివాస్, సుంచు చిరంజీవి, కోరేపు వెంకటేష్, బొడ్డుపల్లి శ్రీనివాస్, రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సన్మానించిన పోలీస్ కమీషనర్

సూర్య కరీంనగర్ ప్రతినిధి




కమీషనరేట్ పరిధిలో వివిధ హోదాల్లో పనిచేసి శనివారంనాడు పదవీ విరమణ పొందిన పదిమంది పోలీసు అధికారులను కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఘనంగా సన్మానించారు.పదవీ విరమణ పొందిన వారిలో కరీంన గర్ లో సాయుధ దళ విభాగం లో ఆర్ ఎస్సై గా పనిచేసిన డి స్వామి (41 సంవత్సరాలు), ఉమెన్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్సై గా పనిచేస్తున్న సిహెచ్ శ్రీనివాస్ (41 సంవత్సరాలు), గన్నేరువరంలో ఏ ఎస్సై గా పనిచేస్తున్న లక్ష్మీనారాయణ (35 సంవత్సరాలు), వీణవంక పి ఎస్ లో ఏ ఎస్సై పి . రవి (35 సంవత్స రాలు), గంగాధరలో ఏఎస్సై పి.కిష్టయ్య (35 సంవత్సరాలు), కరీంనగర్ టూ టౌన్ లో పనిచేస్తున్న ఏఎస్సై జి అనంత రెడ్డి ( (35 సంవత్సరాలు) సాయుధ దళ విభాగం లో ఏ ఎస్సై గా పనిచేస్తున్న ఏ శంకరయ్య ( 40 సంవత్సరాలు) , సాయుధ దళ విభాగంలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న కె . సారంగపాణి( 34 సంవత్సరాలు) , మానకొండూరు పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ఎం డి బాగ్దాద్ ( 34 సంవత్సరాలు) , వీణవంక పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ పి శ్రీనివాస్( 34 సంవత్సరాలు) వీరంతా కలిసి పోలీసు శాఖకు సుదీర్ఘకాలం పాటు విశేష మైన సేవలు అందించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనేది సహజమైన ప్రక్రియ అని అన్నారు. అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని ఆయన కొనియాడారు. ఇంతకాలం వారు అందించిన సేవలకు వారి కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో ఉందని ఆయన గుర్తు చేశారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం పోలీస్ కమీషనర్ స్వయంగా పదవీ విరమణ పొందుతున్న అధికారులను పూల మాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. వారి కి జ్ఞాపికలను అందజేసి, వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి (సంక్షేమం), కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం

## - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

సూర్య చొప్పదండి

చొప్పదండి పట్టణంలో కొనసాగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తాం అని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.శనివారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సెంట్రల్ లైటింగ్ పనుల పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కేవలం పనులు మాత్రమే మంజూరయ్యాయని, నిధులు మంజూరీ కాకపోవడంతో పనులు నిలిచిపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగాయన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకొని తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే సెంట్రల్ లైటింగ్ పనులకు సంబంధించిన నిధుల మంజూరును యుద్ధ ప్రాతిపదిక న ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరి చేయించామని తెలిపారు. నిధుల మంజూరి తోనే పనులు కొనసాగుతున్నాయని, పనుల్లో జాప్యం జరగవద్దని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నెలన్నర కాలంలోగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తామని అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు. 35 కోట్లతో చేపట్టిన ఈ పనులు సర్వ సుందరంగా పూర్తి చేస్తూ, పనుల్లో నాణ్యతను కొనసాగించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని లేని పక్షంలో తామే చర్యలు చేపట్టాల్సి ఉంటుందని ఎమ్మెల్యే హెచ్చరించారు. నియోజకవర్గంలో ఏకైక మున్సిపాలిటీ చొప్పదండి పట్టణం పై ప్రత్యేక దృష్టిని నిలపటం జరిగిందని, రాబోయే రోజుల్లో పట్టణంలో పనులన్నింటినీ పూర్తి చేసి చొప్పదండిని మోడల్ పట్టణంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో కొండగట్టు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాసరెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మునగల రాజేందర్,డీసీసి ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ కొట్టె అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, ముద్దసాని రంగన్న,వల్లాల కృష్ణ హరి, మునిగాల విజయలక్ష్మి,బిచందు,మునిగాల సుధాకర్, గుంటి స్వరూప, కడారి శంకర్, మచ్చ రమేష్, తోడేటి డేవిడ్, పెద్ది రాజేందర్, సత్తు శ్రీనివాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## వివేకానంద విద్యానికేతన్‌లో

# తల్లిదండ్రులచే విద్యార్థులకు "ఆశీర్వచన్"

సూర్య కరీంనగర్

స్థానిక భగత్ నగర్ వివేకానంద విద్యానికేతన్ విద్యాసంస్థలలో తల్లిదండ్రులకు పదవ తరగతి విద్యార్థులచే పాదపూజ కార్యక్రమం నిర్వహించి, తల్లిదండ్రుల నుండి విద్యార్థులు ఆశీర్వచనాన్ని పొందారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన గర్రెపల్లి మహేశ్వర శర్మ తల్లిదండ్రులు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తల్లిదండ్రుల సేవయే నిజమైన జ్ఞానం అందిస్తుందని, కళ్ళ ముందున్న భగవత్ స్వరూపులు తల్లిదండ్రులని విలువైన ప్రవచనాలు అందజేశారు.అనంతరం విద్యాసంస్థల చైర్మన్ కొమురయ్య సొగాని మాట్లాడుతూ నేటి సమాజంలో తల్లిదండ్రులు వారి పిల్లల మధ్య చక్కని బాంధవ్యాలు అనురాగ, ఆప్యాయతలను, విలువలను పెంపొందించే ఉద్దేశంతో తల్లిదండ్రుల చే చిన్నారులకు "ఆశీర్వచన్" కార్యక్రమాన్ని ప్రతి విద్యా సంవత్సరం నిర్వహిస్తున్నామ న్నారు.భారతీయ సంస్కృతి, విలువలను, ఆధ్యాత్మిక భావనను మా విద్యార్థులలో కలిగించడమే ఉద్దేశంగా ముందుకు వెళుతున్నామన్నారు.కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రిన్సిపాల్ మిథున్ జే మిస్త్రి,వైస్ ప్రిన్సిపాల్ సాగర్ సర్కార్, ఏ వో తుంగాని సంపత్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు







# బాధితునికి కోడె లాగే అప్పగింత

సూర్య, వీణవంక



వీణవంక మండల పరిధిలోని వల్భాపూర్ గ్రామంలో బావు రవి తండ్రి రాజయ్య వ్యవసాయ భూమి వద్ద గల దొడ్డి లోని కోడె లాగేల ను ఈనెల 16వ తేదిన రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు. ఈ విషయంను బావు రవి వీణవంక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ తిరుపతి కి ఫిర్యాదు చేయగా వెంటనే ఎస్ఐ తిరుపతి, ఏఎస్ఐ రవి ఆధ్వర్యంలో పిసి దినేష్, పిసి రఘుపతి లను ఒక బృందంగా ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ దర్యాప్తులో భాగంగా శుక్రవారం తడిగొప్పుల అజయ్, మిడిదొడ్డి అభిలాష్, ఒక మైనర్ బాలుడు అనే 3 నిందితులను పట్టుకున్నారు. రైతు బావు రవికి కోడె లాగేలను అప్పగించి, ఈ ముగ్గురు నిందితులను ఎస్ఐ ఆపుల తిరుపతి అరెస్టు చేసినట్టు తెలిపారు.

# హుజురాబాద్ మున్సిపల్‌లో విచారణ

సూర్య, హుజురాబాద్

హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం జెడ్పి సీఈఓ మొగిలి శ్రీనివాస్ విచారణ జరిపారు. ఒక కాంట్రాక్ట్ విషయంలో కాంట్రాక్టర్ భరద్వాజ్ సిఎంవో లో ఫిర్యాదు చేసిన నేపథ్యంలో శనివారం సీఈవో హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో విచారణ జరిపారు. ఫిర్యాదు విషయంపై కమిషనర్ సమ్మయ్య నుండి వివరణ తీసుకున్నారు. నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని ఆయన తెలిపారు. కాగా కాంట్రాక్టు పొందిన వ్యక్తి ఫిర్యాదు చేశాడని, డిజిటల్ కి ఎక్స్ పైర్ కావడం వల్ల కాంట్రాక్టు ఇవ్వడంలో ఆలస్యం జరిగింది తప్ప మరేది లేదని, కాంట్రాక్టర్ ఆరోపణల్లో నిజం లేదని కమిషనర్ సమ్మయ్య వివరించారు.

# "బ్రిలియంట్" పాఠశాలలో ఘనంగా "గోరింటాకు" వేడుకలు

## - అలరించిన చిన్నారుల సెలబ్రేషన్స్




సూర్య రామడుగు

రామడుగు మండల కేంద్రంలో బ్రిలియంట్ మాడల్ పాఠశాలలో గోరింటాకు వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ తోట కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఏడాదిఆషాఢ మాసంలో అమ్మాయిలు బాలికలు చిన్నారులు అందరు గోరింటాకు పెట్టుకోవడం ఆనవాయితీ.గోరింటాకు పెట్టుకోవడం వల్ల శరీరంలో ఉండే వేడి తక్కువ కావడానికి ఉపయోగపడుతుంది. బాలికలు చిన్నారులు గోరింటాకు పెట్టుకుని వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ తోట కిరణ్ కుమార్ ప్రిన్సిపల్ సంధ్యారాణి ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణ అందరికీ హక్కు

సూర్య జగిత్యాల అర్బన్



ప్రతి పౌరుడు మాన, ప్రాణ, ఆస్తి, కుటుంబంపై దాడి జరిగినప్పుడు చట్టం నుంచి రక్షించుకునే హక్కు ఉందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది హరి అశోక్ కుమార్ ప్రజల సమాచారం కోసం తెలిపారు. దీనినే ఆత్మరక్షణ హక్కు అంటారని,తమను తాము రక్షించుకునే సమయంలో ఎదుటి వ్యక్తికి హాని కలిగినా అది నేరం కిందకు రాదు.ప్రమాదం జరిగినప్పుడు పోలీసు స్టేషన్ కు ,కోర్టుకు వెళ్లే సమయం లేనప్పుడు అప్రమాదం నుంచి తనను తను లేదా ఆస్తిని రక్షించుకునే తక్షణ చర్య.ఎవరైనా కత్తితో దాడి చేయబోయినా ,ఇంట్లో దొంగలు పడినా ,మహిళలపై అత్యాచార దాడి జరిగిన సమయాల్లో ఈ హక్కును ఉపయోగించే బలాన్ని,సందర్భాను బట్టి పరిమితంగా వాడాలి.ఎలాంటి ముప్పు ,హాని లేనప్పుడు ,అధికారులు చట్టపరముగా చేసే పనులను అడ్డగించినప్పుడు ,నిబంధనలను అతిక్రమించినా అది వర్తించదు.అక్రమ దాడి జరిగినప్పుడు అన్ని సందర్భాల్లో పోలీసులు వచ్చి రక్షించలేరు.దీనిని దృష్టిలో ఉంచుకొని భారత న్యాయ సంహిత 2023 చట్టం లోని సెక్షన్ 34 నుంచి 44 ప్రకారం తనను తాను రక్షించుకునే హక్కు పౌరులకు కల్పించింది. చట్టాన్ని అర్థం చేసుకొని సరైన సందర్భాల్లో ఉపయోగించుకోవాలి.కానీ అది ఇతరుల ప్రాణాలకు నష్టం వాటిల్లేలా కాదని హరి అశోక్ కుమార్ వివరించారు.

# పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

## -విధుల్లో అలసత్వాన్ని ప్రదర్శిస్తే చర్యలు తప్పవు -కేసుల్లో పరిశోధన పారదర్శకంగా

## -రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**సూర్య-గోదావరిఖని:**
పోలీసులు 24%ఇ%7 అంటే నిరంతరం అప్రమత్తంగా ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఇక్కడి కమిషనరేట్ పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షాలో భాగంగా పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో నేర సమీక్షా సమావేశాన్ని సీపీ నిర్వహించారు. ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్ల వారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్తుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్‌కు సంబంధించన అంశాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందనే అంశాలపై సీపీ సమీక్షించారు. అదేవిధంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై ఆయన అధికారులతో చర్చించడంతో పాటు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ కేసుల దర్యాప్తులో ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్ధతులను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలని, కేసు నమోదయిన వారం రోజుల్లో దర్యాప్తు పూర్తి చేయాలని స్టేషన్ అధికారులు ప్రతి రోజు ఒక గంట పాటు పెండింగ్ కేసులను సమీక్షించాలని చెప్పారు. కేసులు పెండింగ్ ఉంచకూడదని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాలని సూచించారు. అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని, రౌడీషీటర్ల పట్ల కఠినంగా వ్యవహరించడంతో పాటు వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారి పట్ల కఠినంగా వ్యవహిరంచాలని, దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, విజబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని చెప్పారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ విభాగంతో కల్సి పనిచేయాలని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు



తీసుకోవాలని ఆదేశించారు. పోలీసు అధికారులు ఎట్టి పరిస్థితుల్లో విధుల్లో అలసత్వం ప్రదర్శించకూడదని, పోలీసు అధికారుల పనితీరుపైనే రామగుండం పోలీస్ కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు ఆధారపడి ఉంటాయని విషయాన్ని మరచిపోవద్దని చెప్పారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణం లోని కాల్టెక్స్ ఏరియాలోని ఏటీఎం దొంగతనానికి యత్నం చేసిన దొంగలని చాకచక్యంగా పట్టుకొన్న నేన్నాల్ ఎస్ఐ ప్రసాద్, బ్లూ క్లోట్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రవి, కానిస్టేబుల్ సాయి, హెూం గార్డ్ సంపత్ కు సీపీ కాష్ రివార్డ్ అందించి అభినందించారు. ఇంకా ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్, పెద్దపల్లి డీపీసీ పి.కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ, జైపూర్ ఏసీపీ ఏ.వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్ తో పాటు కమీషనరేట్ పరిధిలోని స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, పలువురు ఇన్స్పెక్టర్ లు, సిసి హరీష్ పాల్గొన్నారు.

# సింగరేణి జల, సోలార్, పవన విద్యుత్ ప్రాజెక్టుల్లో వేగం పెంచాలి

## -నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేయాలి

## -ఇంధన శాఖ అన్ని విభాగాల ప్రాజెక్టుల పర్యవేక్షణకు డ్యాష్ బోర్డు

## -సింగరేణి పై సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**
సింగరేణి సంస్థ చేపట్టనున్న 800 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు, 500 మెగావాట్ల పవన విద్యుత్ ప్లాంట్, 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ ఏర్పాట్ల సన్నాహాలను మరింత వేగవంతం చేయాలని, కాల పరిమితిని విధించుకొని సత్వరమే ప్రాజెక్టులను చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శనివారం మహాత్మా జ్యోతి రావ్ పూలే ప్రజా భవన్ లో సింగరేణి కాలరీస్ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా చేపట్టనున్న సోలార్ ప్లాంట్లు, పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్, ఇతర పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్ల పై ఆయన ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% సింగరేణి సంస్థ లోయర్ మానేరు డ్యాం రిజర్వాయర్ పై నిర్మించనున్న 300 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్, మల్లన్న సాగర్ పై నిర్మించతలపెట్టిన 500 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ లకు ఇరిగేషన్ శాఖ ద్వారా రావాల్సిన అనుమతులకు లేఖలు రాయాలని ఆదేశాలు ఇచ్చారు. అనుమతుల కోసం నిత్యం సంబంధిత విభాగాలతో సంప్రదింపులు జరగాలని సూచించారు. అలాగే ఈ ప్రాజెక్టును పూర్తి లాభదాయకంగా చేపట్టేలా ఆదేశాలు ఇచ్చారు. అలాగే సింగరేణి సంస్థ రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో ఏర్పాటుచేయ తలపెట్టిన 500



మెగావాట్ల పవన విద్యుత్తు ప్లాంట్లకు సంబంధించిన డిపిఆర్ లను వచ్చే నెలాఖరుకల్లా పూర్తి చేయాలన్నారు. ఈ వినూత్న ప్రాజెక్టును మరింత ఆమోదయోగ్యంగా మార్చేందుకు వీలుగా అధునాతన సాంకేతికతతో వినియోగించుకోవాలన్నారు. రామగుండం-1 ఏరియాలో మేడిపల్లి ఓపెన్ కాస్ట్ నీటి సంపు ఆధారంగా నిర్మించ తలపెట్టిన 500 మెగావాట్ల పంపుడ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ నిర్మాణం పనులు తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. అలాగే రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ తో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు 1500 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ ను ఆ రాష్ట్రంలోని సోలార్ వ్యాలీలో త్వరితగతిన ఏర్పాటు చేయాలన్నారు. ఈ ఒప్పందంలో భాగంగా ఏర్పాటు చేసే 800 మెగావాట్ల థర్మల్ ప్రాజెక్టు ఏర్పాటుపైనా కూలంకశంగా చర్చించారు. రాజస్థాన్ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు వీలుగా ఈ అంశాన్ని వీలైనంత త్వరగా క్యాబినెట్ లో ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్లాంట్ లతోపాటు సింగరేణి ఏర్పాటు చేయనున్న గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్, బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్ వంటి ఇతర పనులపై కూడా ఆయన నిశితంగా సమీక్షించారు. ఇంధన శాఖకు సంబంధించిన అన్ని విభాగాల పనితీరును, చేపడుతున్న ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు వీలుగా డాష్ బోర్డును రూపొందించాలని ఆదేశించారు. పథకాల అమలులో వేగం పెంచాలని ఆయన ఆదేశించారు. సింగరేణి సంస్థ సీఎండీ ఎన్.బలరాం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి సంస్థ చేపట్టనున్న సోలార్, ఫ్లోటింగ్ సోలార్, పునరుత్పాదక ప్రాజెక్టులకు సంబంధించి వివరించారు. సింగరేణి సంస్థ ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు 7 వేల మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయాలనుకుంటుందని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వ శాఖల నుంచి పలు రకాల అనుమతులు ఇప్పించవలసిందిగా కోరారు. ఈ వ్యాపార విస్తరణ చర్యల వల్ల సంస్థ సుస్థిర భవిష్యత్ సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, తెలంగాణ రెడ్కో వైస్ చైర్మన్, ఎండీ ఆనీలా, సింగరేణి ఈడీ(కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం సుభాని, ఈడీ (ఎస్టీపిపి) చిరంజీవులు, జీఎంలు జానకీ రామ్, శ్రీనివాసులు, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఓపెన్ స్కూల్ విధానం లో టెన్త్, ఇంటర్ చదవడానికి 2025-2026వ విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు కొరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవడం ప్రారంభం అయిందని తెలంగాణ ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ కో- ఆర్డినేటర్ %ు% కమాన్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇల్లందుల విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జూలై-11వ తేదీ నుంచి నిర్దేశిత రుసుముతో ఆగస్టు-12వ తేదీ వరకు ఆలస్య రుసుముతో ఆన్లైన్ లో దరఖాస్తు స్వీకరించటం జరుగుతుందని తెలిపారు. ఈ ఓపెన్ స్కూల్ విధానంలో, బడి మధ్యలో మానివేసిన వారికి 10వ తరగతి ఫెయిల్ అయిన 14 సంవత్సరాలు నిండిన వారికి పదవ తరగతి చదువుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కావున ఆసక్తి , అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగలరని ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు, కమాన్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కార్యాలయానికి వచ్చి 7780760835, 6302744119 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

# సింగరేణి లో పలువురు అధికారులు బదిలీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే పలువురు అధికారులను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. జీఎంలు కార్పొరేట్ లో ట్రాన్స్ పోర్ట్ విభాగంలో పనిచేస్తున్న బి.సీతారామమ్ ను కార్పొరేట్ సోలార్ ఎనర్జీ కి, కొత్తగూడెం రీజియన్ క్వాలిటీ విభాగంలో పనిచేస్తున్న మేకల కనకయ్య ను కార్పొరేట్(ఆర్ అండ్ డి) విభాగానికి, ఎజిఎంలు కార్పొరేట్(ఐ అండ్ పిఎం) విభాగంలో పనిచేస్తున్న జె.వెంకటరమణ ను కొత్తగూడెం రీజియన్(క్వాలిటీ) కు, కార్పొరేట్ సిపిపి లో పనిచేస్తున్న మిర్యాల శ్రీహరి ని కార్పొరేట్(ఐ అండ్ పిఎం) కు, ఆర్జీ-1 ఎస్వోటు జిఎం గా పనిచేస్తున్న గోపాల్ సింగ్ ను బెల్లంపల్లి రీజియన్(క్వాలిటీ)కి, బెల్లంపల్లి ఏరియా ఇంజనీర్ మెస్సు రామనాథం ను ట్రాన్స్ పోర్ట్ జీఎంగా, హైదరాబాద్ లోని పిపిడి లో పనిచేస్తున్న ఎన్.వి.కె.విశ్వనాధరాజు ను విజయవాడ ఆప్మెల్ కు, డిజిఎం హైదరాబాద్ లోని ఐటీ విభాగంలో పనిచేస్తున్న జీవీఎన్.గురుప్రసాద్ ను హైదరాబాద్ పిపిడి విభాగానికి బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులను జారీ చేసింది.

# రామగుండం బల్దియా వార్డుల విభజన తుది నోటిఫికేషన్ విడుదల

## - మ్యాప్ లు, వైశాల్యం, ఓటర్ల సంఖ్య లేకపోవడంతో ఆందోళనలో ఆశావాహులు

**సూర్య-గోదావరిఖని:**
రామగుండం నగరపాలక సంస్థలో డివిజన్ల పునర్విభజన ప్రక్రియ పూర్తయింది. ప్రస్తుతం ఉన్న 50 డివిజన్లను 60 డివిజన్లకు పెంచే ప్రతిపాదనలకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం ముద్ర వేస్తూ జీవో నెంబర్ 145 ను విడుదల చేసింది. అయితే అధికారులు ఈనెల 4 న వార్డుల పునర్విభజన కు సంబంధించిన ముసాయిదాను విడుదల చేశారు. దీనిపై ప్రజల నుంచి అభిప్రాయాలు, ఫిర్యాదులు స్వీకరించిన అధికారులు మార్పులు చేర్పులతో పాటు డివిజన్ ల స్వరూపంపై మ్యాప్ లు, వైశాల్యం, హద్దులు, ఓటర్ల సంఖ్యతో తయారుచేసిన 60 డివిజన్ ల తుది నోటిఫికేషన్ ను విడుదల చేయాల్సి ఉంది. అయితే శనివారం విడుదలైన నోటిఫికేషన్ లో మ్యాప్ లు, వైశాల్యం, ఓటర్ల సంఖ్యకు సంబంధించిన వివరాలను ఇంకా అధికారులు విడుదల చేయలేదు. ఇప్పటికే ఈ నోటిఫికేషన్ విడుదలపై ఉత్కంఠ నెలకొన్న సమయంలో అధికారులు మ్యాప్ లు, వైశాల్యం, ఓటర్ల సంఖ్య విడుదల చేయకపోవడంతో ఇంకా అయోమయం నెలకొంది. ఇప్పటికే డివిజన్ ల స్వరూపం పై అయోమయం ఆందోళనలో ఉన్న మాజీ కార్పొరేటర్లు, ఆశావాహులు ఈ నోటిఫికేషన్ తో మరింత అయోమయానికి గురవుతున్నారు. ఇదిలా ఉండగా కొంతమంది మాజీ కార్పొరేటర్ల డివిజన్ ల స్వరూపం పూర్తిగా మారిపోవడంతో వారు తలలు పట్టుకొని ఇదేందంటూ వారి స్నేహితుల దగ్గర వాపోతున్నారు.



# మహిళ సంఘ సభ్యులకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

## - ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణ రావు

**సూర్య ఎలిగేడు**

ప్రజా ప్రభుత్వం లో అర్హులైన వారందరికి రేషన్ కార్డులు పంపిణి చేస్తున్నామని ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణ రావు అన్నారు. శనివారం మండల కేంద్రం లోని రైతు వేదిక లో 348 రేషన్ కార్డ్స్, 16 కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, స్వ శక్తి సంఘా మహిళలకు బీమా, సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో నిర్వీర్యమై, ఆశాలు వదులుకున్న రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు మోక్షం లేదని, ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజల నడ్డి విర్చిన బి ఆర్ ఎస్ కు తెలంగాణ లో



స్థానం లేదని చెప్పారు. ప్రతి వ్యవసాయ సీజన్ లో వడ్ల కటింగ్ చేయకుండా రైస్ మిల్లులతో మాట్లాడి దించి పిచ్చిన ఘనత విజన్నకే దక్కిందన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇస్తున్నామని చెప్పారు. సి ఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో విద్యా, వైద్యనికి పెద్దపిటా వేస్తుందన్నారు. రెండేళ్లు పూర్తి కాకా ముందే నియోజకవర్గం లో కోట్లాది నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. పేదలకు సన్న బియ్యం ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మార్చి పోరన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ యాకన్నా, ఐ కె పి ఎ పి ఎం సుధాకర్, ఎ వో ఉమాపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువజన కార్య దర్శి దుగ్యాల సంతోష్ రావు, మాజీ సర్పంచ్ లు అర్షనపల్లి వెంకటేశ్వర్ రావు, గోల్లే భూమేష్, బూర్ల సింధూజ, నాయకులు కోరుకంటి వెంకటేశ్వర్ రావు, నరహరి సుధాకర్ రెడ్డి,బాలసాని పర్శరాం గౌడ్, పల్లెర్ల వెంకటేష్, కొత్తిరెడ్డి అశోక్ రెడ్డి, గోపు లక్ష్మ రెడ్డి, పెద్దపల్లి దేవరాజ్, వెంకట్ రెడ్డి, కాసార్ల మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పీవీ నరసింహారావు జయంతి వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**



పీవీ నర్సింహారావు జయంతి సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో పీవీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్ది కుమార్ మాట్లాడుతూ పీవీ రాష్ట్రానికి, దేశానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా, ప్రధాన మంత్రిగా అనేక పదవులు చేపట్టి ఆ పదవులకే వన్నె తెచ్చిన మహా నాయకుడని, 2024 ఫిబ్రవరి 9న భారతరత్న పురస్కారం పొందిన గొప్ప నాయకుడని గుర్తు చేసుకున్నారు.నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ పటిమతో అనేక విజయాలు సాధించారని, అందరికీ ఆయన జీవితం ఆదర్శనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామారావు, కనుమల్ల సంపత్, ఎక్కేటిసంజీవరెడ్డి, మహిపాల్ యాదవ్, అన్నం ప్రవీణ్, పెద్ది శివకుమార్, గూడెపు ఓదెలు, మారేపల్లి ప్రశాంత్, గంగారం మహేష్, ధర్మకర్తలు పాల్గొన్నారు.

## పీవీ నరసింహారావుకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



8వ కాలనీ తెలంగాణ చౌరస్తాలో మాజీ ప్రధాని నరసింహారావు 104వ జయంతి కార్యక్రమం పట్టణ అధ్యక్షులు శ్రీ పరకాల ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా మారెల్లి రాజిరెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేటి రాజేష్ మాజీ కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ జక్కుల దామోదర్ రావు మాట్లాడుతూ పీవీ నరసింహారావు మొట్టమొదటి తెలుగు ప్రధానిగా భారత దేశ ఆర్థిక పరిస్థితి క్షీణించిన సమయం లో ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని కాపాడినారు. అదే కాకుండా వారు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మార్క రాజు, అనుమ రాములు, కిషన్ నాయక్, పిన్నింటి రాంరెడ్డి, మెతుకు అవినాష్, పూజారి రాకేష్ లక్కారం శంకర్ లక్ష్మన్‌తో పాటు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బోయినపల్లి ఎస్ ఐనీ కలిసిన ప్రెస్ క్లబ్ సభ్యులు

**సూర్య బోయినపల్లి**



మండలం ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రాజ్ కుమార్‌ను బోయినపల్లి మండల నూతన ప్రెస్ క్లబ్ సభ్యులు అధ్యక్షులు పట్నం ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై రాజ్ కుమార్‌ను శాలువాతో సత్కరించి పూల బొకేను అందజేశారు.

## విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలి

**- పట్టణ సీఐ కృష్ణ**

**సూర్య సిరిసిల్ల టౌన్**



కార్పొరేట్ స్థాయి కళాశాలలకు దీటుగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో నూతనంగా ప్రారంభించిన నేతాజీ డిగ్రీ కళాశాలలో ఉద్యోగ కల్పనకు శ్రీకారం చుట్టారు.మరోవైపు నూతన సంవత్సరానికి విద్యార్థులను ఆహ్వానిస్తూ ఫ్రెషర్స్ డే ను ఘనంగా నిర్వహించారు.సిరిసిల్ల పట్టణంలోని నేతాజీ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో సిరిసిల్ల పద్మనాయక ఫంక్షన్ హాల్ లో ఉద్యోగ కల్పనలో భాగంగా ఇంటర్ షిప్ ప్రోగ్రాం ద్వారా గాట్నిక్స్ కంపెనీలో 50 మంది విద్యార్థులకు ఆఫర్ లెటర్లను పట్టణ సిఐ కృష్ణ చేతుల మీదుగా అందించారు.మరోవైపు గత రెండు నెలలుగా కళాశాలలో కంప్యూటర్ కోర్స్ పూర్తి చేసుకున్న 180 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లను అందించారు. అనంతరం ఈ విద్యా సంవత్సరం కళాశాలలో చేరిన విద్యార్థిని విద్యార్థులకు ఫ్రెషర్స్ డే కార్యక్రమం చేపట్టారు. విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో నేతాజీ డిగ్రీ కళాశాల చైర్మన్ జూపల్లి పృథ్వీదర్ రావు, కరస్పాండెంట్ నాయిని జగన్మోహన్ రావు, ప్రిన్సిపల్ రేశం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించినట్లుగా ఎదగాలని అనుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు శ్రమించాలని పట్టణ సీఐ కృష్ణ కోరారు.ఎలాంటి చెడు వ్యసనాలకు తావివ్వకుండా తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా అనుకున్న లక్ష్యాన్ని చేరాలని కృష్ణ పిలుపునిచ్చారు.

## కూలిన కల్వర్టుకు మరమ్మత్తులు చేసిన ఇల్లంతకుంట యువజన సంఘాల నాయకులు

**సూర్య. ఇల్లంతకుంట. 02.**



ఇల్లంతకుంట–కూనబోయిన పల్లెకు వెళ్ళే రహదారిలో వర్షంవల్ల కూలిన కల్వర్టుకు ఇల్లంతకుంట యువజన సంఘాల నాయకులు, సభ్యులు కలిసి మరమ్మత్తు పనులను శనివారం చేశారు.శుక్రవారం ముస్కానిపేటకు చెందిన సంజీవరెడ్డి కల్వర్టు కూలడం ను గ్రహించకుండా వెళ్లి మృతి చెందాడు. ఆ దుర్ఘటనకు చలించిపోయిన ఇల్లంతకుంట యువజన సంఘాల నాయకులు రోడ్డు మరమ్మతులు పూర్తి చేసి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడడం పట్ల యువజన సంఘాల నాయకులను మండల ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమములో స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుల ఎం రాజు,మాజీ వార్డు సభ్యుడు చిట్టి ప్రదీప్ రెడ్డి, మామిడి పర్శరామ్, కునబోయిన సుధాకర్. రేగుల కార్తీక్. తిప్పారపు శ్రీనివాస్, మొగిల్ల బాబు, తిప్పారు సతీష్ ,మామిడి నాగరాజు, సతీష్. కునబోయిన కనుకయ్య, పోలీసు సిబ్బంది, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే తెలంగాణ తల్లి ఐకాన్ అవార్డు తీసుకున్న పిన్నంశెట్టి జ్యోతిర్మయి

**సూర్య కోరుట్ల టౌన్**



హైదరాబాద్ రవీంద్ర భారతి స్టేడియం వేదికగా శనివారం రోజు సావిత్రి బాయి పూలే తెలంగాణ తల్లి ఐకాన్ అవార్డు అందుకున్న పిన్నంశెట్టి జ్యోతిర్మయి శ్రీనివాస్‌ను పలువురు అభినందించారు.

## ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి చెక్కులు అందజేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్లలో ఇటీవల గణపతి విగ్రహాల తయారీ కేంద్రం వద్ద విద్యుత్ షాక్ తో మరణించిన కోరుట్లకి చెందిన ఎల్లుట్ల సాయి, అల్వాల వినోద్ కుటుంబ సభ్యులను పరామర్శించి పది లక్షల రూపాయల విలువ గల చెక్కులను అందజేసిన మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్,ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ వీరి వెంట కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ స్కూల్ పిల్లల నమోదు పెంచాలి

**- సిడిపిఓ వాణిశ్రీ**

**సూర్య బీర్పూర్**



అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ స్కూల్ పిల్లల నమోదు పెంచాలి అని ధర్మపురి ప్రాజెక్ట్ సిడిపిఓ వాణిశ్రీ అన్నారు. శనివారం బీర్పూర్, సారంగాపూర్ సెక్టార్ల మీటింగ్లో భాగంగా టీచర్లకు ప్రీస్కూల్ పిల్లల నమోదు పెంచడం కొరకు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ వాణిశ్రీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ శ్యామ్, మ్యామ్ పిల్లల మెడికల్ చెకప్స్ ఫాలో అప్స్ గురించి తగిన శ్రద్ధ తీసుకోవాలని సలహాలు సూచనలు అంగన్వాడీ టీచర్స్‌కి ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అన్ని అంగన్వాడీ కేంద్రాలలో కిచెన్ గార్డెన్స్ డెవలప్ చేయాలని, వర్షాకాలంలో వచ్చేటటువంటి సీజనల్ వ్యాధుల గురించి తల్లులకు అవగాహన ఇవ్వాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారికి తగిన సూచనలు ఇవ్వాలని అంగన్వాడీ టీచర్స్‌కు అవగాహన కల్పించారు. అనంతరం ఆషాడ మాసం సందర్భంగా గోరింటాకు సంబరాలు సెక్టార్ మీటింగ్లో వనభోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ శైలజ, లతలు రెండు మండలాల్లోని అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మన్నెంపల్లి పాల ఉత్పత్తిదారులు సంస్థ 23వ వార్షిక మహాసభ

**సూర్య తిమ్మాపూర్**



మన్నెంపల్లి పాల ఉత్పత్తిదారులు సంస్థ ఆవరణలో శనివారం 23వార్షిక మహాసభ అధ్యక్షులు శ్రీ పోతుగంటి సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.దీనికి ముఖ్యఅతిథిగా డైరీ రూట్ సూపర్వై జ్ సింగిరెడ్డి మల్లారెడ్డి హాజరయ్యారు. దీనిలో భాగంగా సెక్రటరీ గుంటి మధుకర్ ఆదాయ లాభ నష్టాలు వివరించారు.సంస్థ వార్షిక 88,99,339 లక్షల టర్నోవర్ చేయగా 5,07,729.77 నిఖర లాభం వచ్చింది. అలాగే సంవత్సరకాలంలో సంఘంలో అత్యధిక పాలు సరఫరా చేసిన ఉత్పత్తి దారులకు ఆవుపాలలో మొదటి బహుమతి కొలకని రాజయ్య ద్వితీయ బహుమతి పారునంది రేఖ గేదపాలలో మొదటి బహుమతి సిర్ర లచ్చయ్య ద్వితీయ బహుమతి కమెరాసంపత్ ఇవ్వడం జరిగింది. అలాగే రెండు పాలక వర్గ స్థానాలు పదవీకాలం ముగియడంతో పురుషుల నుండి కొలకని రాజయ్య స్త్రీ నుండి జేజేల కనకమ్మ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గా సభ్యులు ఖమ్మం ఓదలు పారునంది మల్లేష్ సానగొండ అనిల్ అనగోని రాజయ్య నాంపల్లి తిరుపతి దుర్గం హైమవతి సిబ్బంది రావుల అరవింద్ బినాపెల్లి రాకేష్ కైరీ కౌశిక్ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.